www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
27.06.2024
సంపుటి:2 సంచిక:253

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

## విద్యాసంస్థల్లో వికలాంగులకు 5% రిజర్వేషన్

- తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెపింది. విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5% రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బుధవారం ఆ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలు, ప్రభుత్వం నుంచి సహాయం పొందుతున్న ఇతర ఉన్నత విద్యా సంస్థలు బెంచ్ మార్క్ వైకల్యం ఉన్న వ్యక్తుల కోసం ఐదు శాతం కంటే తక్కువ సీట్లను రిజర్వ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. బెంచ్ మార్క్ వైకల్యం ఉన్న వ్యక్తులకు ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశానికి ఐదేళ్ల గరిష్ట వయోపరిమితి సడలింపు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.



## ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలి

- హైదరాబాద్-విజయవాడ హైవే ఆరు వరుసలు
- ఐకానిక్ బ్రిడ్జి, ఎలివేటెడ్ కారిడార్
- ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో నాలుగు వరుసలు
- మంథనికి జాతీయ రహదారిని ప్రకటించాలి
- కేంద్రమంత్రి గడ్కరీకి సీఎం రేవంత్ విజ్ఞప్తి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన మూడోరోజు కొనసాగుతోంది. ఈ పర్యటనలో పార్టీ పెద్దలతో పాటు పలువురు కేంద్రమంత్రులతో సమావేశమయ్యారు. బుధవారం మూడోరోజు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ఎమ్మెల్యే వివేక్ ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ నూతన జాతీయ రహదారుల ప్రకటన, ఇప్పటికే జాతీయ రహదారులుగా ప్రకటించిన మార్గాల పనుల ప్రారంభం తదితర విషయాలను కేంద్రమంత్రి దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. సంగారెడ్డి నుంచి నర్సాపూర్‌తూప్రాన్‌గజ్వేల్‌జగదేవ్పూర్‌భువనగిరిచౌటుప్పల్ (158.645కిమీ) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కోరారు. దాని భూ సేకరణకు

..మిగతా 2 లో

## అసద్ జై పాలస్తీన్ అనడం వెనుక ఉద్దేశం ఏంటి?

- దేశానికి ఏమైనా అన్యాయం చేయదల్చుకున్నాడా?
- బీజేపీ నేత మాధవీలత విమర్శలు

..మిగతా 2 లో




# ప్రతిపక్ష హోదా గల్లంతు..!



## జోరుగా ఆపరేషన్ ఆకర్ష్

- హస్తం గూటికి వరుసగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- క్యూలో మరో 20 మంది బీఆర్ఎస్ నేతలు
- అసెంబ్లీలో 70కి చేరిన హస్తం బలం
- దూకుడు ప్రదర్శిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- అనర్హత వేటు పేరిట గులాబీ రోదన
- రెండు జాతీయ పార్టీల మధ్య పోకచెక్కలా కారు
- ఎర్రవెల్లి ఫాం హౌజ్‌లో నేతలతో కేసీఆర్ వరుస భేటీలు
- భేటీలు ఫలితాలిస్తాయా అన్నదానిపైనే సర్వత్రా చర్చ



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వరుసగా కాంగ్రెస్ బాట పడుతున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌లో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, పల్లా రాజేశ్వర్ మాత్రమే మిగిలే సూచనలు కనిపిస్తున్నాయి. ఇదే లక్ష్యంతో రేవంత్ దూకుడు ప్రదర్శిస్తున్నారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వాళ్లను మాత్రమే రేవంత్ కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి 39 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. ఇప్పటికే తెల్లం వెంకట్రావ్, దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి కారు దిగి హస్తం గూటికి చేరారు. ఇప్పుడు మరో 20 మంది బీఆర్ఎస్ నేతలు కూడా కాంగ్రెస్‌లో టచ్‌లో ఉన్నట్లు దానం నాగేందర్ చెబుతున్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి సహా ఇతర నాయకులు పార్టీలో చేరబోతున్నారని అన్నారు.

**మ్యాజిక్ ఫిగర్ 12**
ఇదిలా ఉంటే తెలంగాణలో ఈ జంపింగుల వల్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఈ రోజుకు 70 మంది దాకా పెరిగారు. కాంగ్రెస్ 2023 ఎన్నికల్లో గెలిచింది అరవై నాలుగు ఎమెల్యేలను మాత్రమే. అంటే ఆరు నెలల తేడాలో ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అటు నుంచి ఇటు జంప్ అయ్యారు అన్న మాట. మరి రానున్న రోజులలో ఇంకా మారుతారు అని అంటున్నారు. కాంగ్రెస్ వర్గాలు చెబుతున్న దానిని బట్టి చూస్తూంటే పాతిక మంది దాకా ఎమ్మెల్యేలు క్యూ కట్టి ఉన్నారట. అంటే బీఆర్ఎస్ కి ఉన్న 39 నంబర్ లో పాతిక మందిని తీసేసే కేవలం పద్నాలుగు మంది మాత్రమే మిగులుతరు అన్న మాట. అంటే సరిపడా మ్యాజిక్ ఫిగర్ 12 అంటే దానికి బొటా బొటీగా బీఆర్ఎస్ కి మిగులుతారో లేదో తెలియడం లేదు అని అంటున్నారు.

**మునిగిపోయే పడవ బీఆర్ఎస్**
ఎన్నికలు జరిగి నిండా ఏడాది కాలేదు. ఇంకా నాలుగేళ్లకు పైగా అధికారం కాంగ్రెస్ చేతుల్లో ఉంది. మరి ఆనాటికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎందరు ఉంటారు అన్న చర్చ అయితే సాగుతోంది. మరోవైపు మునిగిపోయే పడవలాంటి బీఆర్ఎస్‌లో ఉండటం కంటే జంప్ అవడమే మేలు అని ఆ పార్టీ నాయకులు అనుకుంటున్నారని టాక్. గత ఎన్నికల్లో ఓటమి పాలైన నేతలు కూడా బీఆర్ఎస్‌ను వీడేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్

..మిగతా 2 లో

### నీవు నేర్పిన విద్యయే కదా నీరజాక్షా

ఇక బీఆర్ఎస్ ది చూస్తే అరణ్య రోదనగానే ఉంది. మా ఎమ్మెల్యేలు వెళ్ళిపోతున్నారు అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తున్నారు కానీ నీవు నేర్పిన విద్యయే కదా నీరజాక్షా అని షబ్బీర్ అలీ లాంటి వారు అంటున్నారు. ఆనాడు బీఆర్ ఎస్ అధికారంలో ఉన్నపుడు భట్టి విక్రమర్కకు కనీసం ప్రతిపక్ష స్థానం కూడా లేకుండా ఎమ్మెల్యేలను లాగేసినపుడు ఈ నీతిసూత్రాలు ఎక్కడికి వెళ్ళిపోయాయని ప్రశ్నిస్తున్నారు. అంటే నాడు వారు చేశారు నేడు వీరు చేస్తున్నారు అని అనుకోవచ్చు. కానీ వారూ వీరూ అడ్డినా ఎమ్మెల్యేలు అయితే ఆగేట్టు లేరు. వారంతట వారే అధికార పార్టీ వారికి టచ్ లోకి వచ్చి చేరిపోతామని అంటున్నారు. ఇదే ఇపుడు రాజకీయాల్లో వింత పరిస్థితి.

# తొందర పడకండి..

## ఎమ్మెల్యేలతో కేసీఆర్.. ఎమ్మెల్యేలతో వరస భేటీలు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తొందరపడకండి.. అంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆ పార్టీ ఎమ్మెల్యేలకు హితబోధ చేస్తున్నారు. పార్టీ మారుతున్న నేతల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేడర్ కు చెబుతున్నారు. ఇటీవల, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్‌లో చేరడంతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. బాన్సువాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌లు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ గూటికి చేరిన విషయం తెలిసిందే.
కేసీఆర్ ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో వరస భేటీ అవుతున్నారు. నిన్న పలువురు ఎమ్మెల్యలతో కేసీఆర్ మంతనాలు జరపగా.. ఇవాళ హరీశ్ రావు, మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, సుధీర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డిలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ మారుతున్న నేతల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తొందరపడొద్దని ఎమ్మెల్యేలకు కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది. కాగా మంగళవారం ఎర్రవల్లిలోని ఫాంహౌజ్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద గౌడ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్ రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, నాయకులు క్యామ మల్లేశ్, రావుల శ్రీధర్ రెడ్డిలు హాజరైన విషయం తెలిసిందే.

## జీహెచ్ఎంసీ కమిషనర్ గా ఆమ్రపాలి

- రోనాల్డ్ రోస్ నుండి బాధ్యతల స్వీకరణ






**విశాలభారతి, హైదరాబాద్:** జీహెచ్ఎంసీ నూతన కమిషనర్ గా ఐఏఎస్ అధికారిని ఆమ్రపాలి కాట బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో ఐఏఎస్ ల బదిలీల నేపథ్యంలో జీహెచ్ఎంసీ కమిషనర్ గా ఉన్న రోనాల్డ్ రోస్ ను ప్రభుత్వం బదిలీ చేస్తూ, ఆయన స్థానంలో ఆమ్రపాలి కాట కు జీహెచ్ఎంసీ కమిషనర్ గా పూర్తి స్థాయి అదనపు భాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు రోనాల్డ్ రోస్ నుండి ఆమె బాధ్యతలను బుధవారం స్వీకరించారు. అనంతరం ఆమ్రపాలి మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరి సహకారం తీసుకుంటానని వెల్లడించారు. ఈసందర్భంగా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు మర్యాదపూర్వకంగా ఆమెను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు .2010 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ ఆఫీసర్ ఆమ్రపాలి. ఆమె స్వస్థలం ఒంగోలులోని ఎన్ అగ్రహారం. ఆమె తల్లిదండ్రులు కాటా వెంకటరెడ్డి, పద్మావతి. విశాఖలోనే ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఏపీ కేడర్‌లో 2010 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అధికారిణిగా విధుల్లో చేరారు. 2013లో వికారాబాద్ సబ్ కలెక్టర్‌గా పని చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వరంగల్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందే వరకు ఆమె కేంద్ర ప్రభుత్వంలోనే పని చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆమె మళ్లీ తెలంగాణలో అడుగుపెట్టారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీలో జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ఉన్న.. ఆమ్రపాలిని జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమించింది ప్రభుత్వం.



## సమ్మె విరమించిన జూనియర్ డాక్టర్లు

- రాష్ట్రప్రభుత్వంతో చర్చలు సఫలం
- 8 డిమాండ్లలో 6 డిమాండ్లకు సర్కారు ఓకే
- మంత్రి దామోదర రాజనర్సింహ హామీతో సమ్మె విరమణ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో జూనియర్ డాక్టర్లు సమ్మె విరమించారు. రాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. తమ డిమాండ్లపై వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హామీ ఇవ్వడంతో జూడాలు సమ్మె విరమణకు అంగీకరించారు. ఎనిమిది డిమాండ్లలో ఆరింటికి మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు. అంతకుముందు తెలంగాణ ప్రభుత్వం రెండు

..మిగతా 2 లో

## గురుకుల అభ్యర్థుల బాధలు కనిపించడం లేదా?

- మాజీ మంత్రి హరీశ్‌రావు

..మిగతా 2 లో



## కేజ్రీవాల్‌కు మూడు రోజుల సీబీఐ కస్టడీ

- ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ కోర్టు అనుమతి

**విశాలభారతి,న్యూఢిల్లీ :** మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు మూడురోజుల కస్టడీకి ఇచ్చింది. మద్యం పాలసీ కేసులో సీబీఐ ఆయనను బుధవారం తిహార్ జైలులో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కోర్టులో ఆయనను హాజరుపరిచిన సీబీఐ.. ఐదు రోజుల కస్టడీకి కోరింది. అయితే, కోర్టు మూడురోజులు కస్టడీకి అనుమతించింది. ఆయనను 29న సాయంత్రం 7గంటల్లోగా కోర్టులో హాజరుపరుచాలని సీబీఐని కోర్టు ఆదేశించింది. అంతకుముందు కోర్టులో విచారణ సమయంలో కేజ్రీవాల్ మాట్లాడుతూ మనీష్‌సిసోడియాపై తాను వాంగ్మూలం ఇచ్చానని సీబీఐ చెబుతోందని.. ఇందులో వాస్తవం లేదన్నారు. మనీష్ సిసోడియా నిర్దోషి అని.. ఆమ్ ఆద్మీ పార్టీ సైతం ఎలాంటి తప్పుచేయలేదని.. తాను సైతం నిర్దోషినేనన్నారు. కేసు విచారణ సమయంలో ఆయన స్వయంగా నిల్చొని మాట్లాడారు. మనీష్ సిసోడియాపై వాంగ్మూలం ఇచ్చానని మీడియాకు సీబీఐ చెబుతుందంటో అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను ఎలాంటి ప్రకటన ఇవ్వలేదన్నారు. తాను ఇప్పుడే అరెస్టు చేశారని.. రాబోయే మూడు నాలుగు రోజులు ఇవే చెబుతారని.. ఈ విషయాన్ని మీడియాలో పెట్టి పరువు తీస్తున్నారో కూడా రికార్డుల్లోకి తీసుకోవాలన్నారు.



# సమ్మె విరమించిన జూనియర్ డాక్టర్లు

మొదటిపేజీ తరువాయి

జీవోలను జారీ చేసింది. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల జూడాల వసతిగృహాల నిర్మాణానికి జీవో విడుదల చేసింది. కాకతీయ వైద్య కళాశాలలో రహదారుల పునరుద్ధరణకు నిధులు విడుదల చేస్తూ జీవో జారీ చేసింది. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులతో పాటు కాకతీయ వర్సిటీకి రూ.204.85 కోట్లు కేటాయించింది. ఉస్మానియా వసతి భవనాలు, రోడ్లకు రూ.121.90 కోట్లు, గాంధీ ఆసుపత్రికి 79.50 కోట్లు, కాకతీయ వర్సిటీలో సీసీ రోడ్లకు రూ.2.75 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

**ఉస్మానియా మెడికల్ కాలేజీ(రూ. 121.90 కోట్లు)**

**లేడిస్ హాస్టల్ నిర్మాణానికి రూ. 80 కోట్లు**

**మెన్స్ హాస్టల్ నిర్మాణానికి రూ. 35 కోట్లు**

**డెంటల్ హాస్టల్ నిర్మాణానికి రూ. 6 కోట్లు**

**బాయ్స్ హాస్టల్ రినోవేషన్‌కు రూ. 50 లక్షలు**

**కృష్ణవేణి లేడిస్ హాస్టల్ ముందు సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 40 లక్షలు**

**గాంధీ మెడికల్ కాలేజీ(రూ.79.50 కోట్లు)**

**లేడిస్ హాస్టల్ నిర్మాణానికి రూ. 42 కోట్లు**

**మెన్స్ హాస్టల్ నిర్మాణానికి రూ. 23 కోట్లు**

**సీనియర్ రెసిడెంట్ బ్లాక్ హాస్టల్ నిర్మాణానికి రూ. 14.50 కోట్లు**

**కాకతీయ మెడికల్ కాలేజీ**

**ఇంటర్నల్ సిమెంట్ కాంక్రీట్ రోడ్ల నిర్మాణానికి రూ. 2.75 కోట్లు**

# ప్రతిపక్ష హోదా గల్లంతు..!

మొదటిపేజీ తరువాయి



పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత ఎన్నికల్లో పాలకుర్తిలో ఆయన ఓడిపోయారు. ఇప్పుడు కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు టాక్. కానీ రేవంత్ మాత్రం ఓడిపోయిన నేతలకు తలుపు తెరవట్లేదని తెలిసింది. ఇలాంటి నాయకుల వల్ల ఎలాంటి లాభం లేదన్నది రేవంత్ అభిప్రాయం. అందుకే ఇలాంటి మాజీలను చేర్చుకుని సొంత పార్టీ నుంచి వ్యతిరేకత ఎదుర్కోవడం కంటే వీళ్లకు నో చెప్పేందుకే రేవంత్ మొగ్గు చూపుతున్నారని టాక్.

**పట్టు బిగిస్తోన్న కాంగ్రెస్**

బీఆర్ఎస్ ఎన్నడూ లేనంతగా సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఆ పార్టీలో ఎవరు ఉంటారో ఎవరో వెళ్ళిపోతారో తెలియని పరిస్థితి ఉంది. ఇక పార్టీని నాలుగున్నరేళ్ల పాటు గట్టిగా నడపడం కష్టమే అంటున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఒక వైపు తెలంగాణాలో పట్టు కోసం చూస్తోంది. మరో వైపు తెలంగాణాలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తన పట్టుని బిగిస్తోంది. ఇలా రెండు జాతీయ పార్టీల మధ్య ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ నలిగిపోతోంది. బీఆర్ఎస్ ని ఎలిమినేట్ చేసే విషయంలో కాంగ్రెస్ బీజేపీ ఒకే అజెండాతో పనిచేస్తున్నాయా అన్నది కూడా ఉంది. మొత్తం మీద బీఆర్ఎస్ ప్రతీ రోజూ జంపింగ్ జపాంగులను లెక్క వేసుకుంటూ చింతించడమే మిగిలింది.

**రంగంలోకి గులాబీ బాస్**

పార్టీ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా చేజారుతున్నారు. 'హస్తం' కండువా కప్పుకుంటున్నారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలు 'కారు' దిగారు. దీంతో గులాబీ బాస్ రంగంలోకి దిగారు. నష్టనివారణ చర్యలకు సిద్ధమవుతున్నారు. ప్రతిపక్ష హోదా పోకుండా పకడ్బందీ వ్యూహం రచిస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కీలక నేతలతో ఎర్రవెల్లి ఫామ్ హౌజ్ లో భేటీలు నిర్వహిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 'కారు' గుర్తుపై 39 మంది ఎమ్మెల్యేలు గెలుపొందారు. ఇందులో ఇప్పటికే దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లా వెంకట్రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ కుమార్ కాంగ్రెస్ లో చేరారు. అంతకు ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో కంటోన్మెంట్ లో నిర్వహించిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపొందింది. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య 33కు తగ్గిపోయింది. మరికొంత మంది కూడా కాంగ్రెస్ లో చేరేందుకు క్యూ కడుతున్నట్లు తెలుస్తున్నది. అసెంబ్లీ సమావేశాల నాటికి బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసే దిశగా కాంగ్రెస్ అడుగులు వేస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. దీనికి చెక్ పెట్టేందుకు కేసీఆర్ అస్త్రాలను సిద్ధం చేసినట్లు తెలుస్తున్నది.

**రిక్తహస్తమే దిక్కా?**

అయితే, పార్టీ మారుతారనే ప్రచారం జరగడంతో భద్రాచలం, స్టేషన్ ఘన్ పూర్, బాన్సువాడ, జగిత్యాల ఎమ్మెల్యేలు గతంలో కేసీఆర్ ను కలిశారు. పార్టీ మారబోమని ప్రకటించారు. అయితే ఆ తర్వాత కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇప్పుడు మరికొంతమంది ఎమ్మెల్యేలు పార్టీ మారతారనే ప్రచారం జరుగుతున్నది. అయితే కేసీఆర్ నిర్వహించే భేటీల్లో పాల్గొని వారు ఎలాంటి హామీ ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. అసలు ఈ భేటీలు ఏమేరకు ఫలితాలిస్తాయనే దానిపై పార్టీలో చర్చనీయాంశమైంది.

**ప్రతి రోజు భేటీలు**

**ఎర్రవెల్లి ఫాం హౌజ్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ప్రతి రోజు భేటీ అయ్యేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందించారు. ఒక్కొక్కరితో విడిగా మాట్లాడాలని, వారి సమస్యలను తెలుసుకోవాలని భావిస్తున్నారు. వారిలో భరోసా నింపడంతోపాటు మనోధైర్యం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలను వివరించి వారిని మానసికంగా సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ఎర్రవెల్లి ఫామ్ హౌజ్ లో మంగళవారం నుంచి సమావేశాలు స్టార్ట్ చేశారు.**



# అసద్ జై పాలస్తీన్ అనడం వెనుక ఉద్దేశం ఏంటి?

- **దేశానికి ఏమైనా అన్యాయం చేయదల్చుకున్నాడా?**
- **నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీలు ప్రశ్నించాలి?**
- **దేశంపై విశ్వాసం చూపకుండా విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడు**
- **హమాస్ ను సంతోషపరించేందుకే అలా మాట్లాడాడా?**
- **బీజేపీ నేత మాధవీలత విమర్శలు**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పార్లమెంట్ లో జై పాలస్తీన్ అనడం వెనుక ఉన్న ఉద్దేశ్యమేంటని బీజేపీ నేత మాధవీలత ఘాటు విమర్శలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు బుధవారం ఒక ప్రకటనలో ఆమె కౌంటర్ ఇచ్చారు. అసద్ వ్యాఖ్యల వెనుక ఏమైనా కుట్రలు దాగిఉన్నాయా?, దేశానికి ఏమైనా అన్యాయం చేయదల్చుకున్నారా? అంటూ అనుమానం వ్యక్తంచేశారు. ఆయన చేసిన కామెంట్స్ పై నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఏజెన్సీలు అసదుద్దీన్ ను ప్రశ్నించాలని కోరారు. భారతదేశానికి విశ్వాసాన్ని చూపించాల్సిన వారే.. దేశానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. హమాస్ వాళ్లను సంతోషపరిచేందుకే అసద్ మాట్లాడారేమో అంటూ చురకలంటించారు. దేశ సంరక్షణ ఏ దిశగా వెళ్తోందని, పార్లమెంట్ సురక్షితంగా ఎలా ఉంటుందని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. ఏ దేశంలో పుట్టినవారు ఆ దేశాన్ని ప్రేమిస్తారని, కానీ ప్రజలు ఎన్నుకున్న వ్యక్తే వికృత రూపంగా మాట్లాడటం దురదృష్టకరమని మాధవీలత విమర్శలుగుప్పించారు.

# ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలి





మొదటిపేజీ తరువాయి

అయ్యే వ్యయంలో సగ భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోందని కేంద్రమంత్రి గడ్కరీకి సీఎం వివరించారు. చౌటుప్పల్ నుంచి అమన్గల్‌షాద్నగర్‌సంగారెడ్డి (181.87కిమీ) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలన్నారు.

ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి, ఈ ఏడాది ఎన్హెచ్ఏఐ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుంచి వలిగొండతొర్రూర్‌నెల్లికుదురుమహబూబాబాద్‌ఇల్లెందుకొత్తగూడెం వరకు రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలన్నారు. ఇందులో కేవలం ఒక ప్యాకేజీ కింద 69 కిమీలకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ రహదారిలో మిగిలిన మూడు ప్యాకేజీలకు (165కిమీ) టెండర్లు పిలిచినందున వెంటనే పనులు ప్రారంభించాలన్నారు.

హైదరాబాద్‌విజయవాడ (ఎన్‌హెచ్ 65) జాతీయ రహదారిని 2024, ఏప్రిల్‌లోగా ఆరు వరుసలుగా విస్తరించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య కీలకమైన ఈ రహదారిలో రోజుకు 60 వేలకుపైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, వాహనాల రద్దీతో ప్రమాదాలు చోటు చేసుకొని పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్ఏఐ, కాంట్రాక్ట్ సంస్థ మధ్య వివాదాన్ని పరిష్కరించి త్వరగా ఆరు వరుసలుగా రహదారి విస్తరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

కల్వకుర్తి నుంచి కొల్లాపూర్‌సోమశిలకరివెననంద్యాల (ఎన్‌హెచ్ 167కే) మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి 142 కి.మీ. పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని కేంద్ర మంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. మిగిలిన 32 కి.మీ. పనులకు, ఐకానిక్ బ్రిడ్జికి టెండర్లు పిలిచారని, ఆ పనులు వెంటనే ప్రారంభించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఈ రహదారి పూర్తయితే హైదరాబాద్ వాసులకు తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని వివరించారు.

కల్వకుర్తినంద్యాల రహదారి (ఎన్‌హెచ్ 167కే) హైదరాబాద్‌శ్రీశైలం మార్గంలో ఉన్న రహదారిలో (ఎన్‌హెచ్ 765కే) 67 కిలోమీటర్ వద్ద (కల్వకుర్తి) ప్రారంభమవుతుంది. ఎన్‌హెచ్ 167కే జాతీయ రహదారి పనులు చేపట్టినందున, హైదరాబాద్ కల్వకుర్తి వరకు ఉన్న (ఎన్‌హెచ్ 765కే) రహదారిని రెండు వరుసల నుంచి నాలుగు వరుసలుగా విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. కల్వకుర్తికరివెన వరకు జాతీయ రహదారి పూర్తయ్యే లోపు ఈ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరణకు అనుమతులు ఇవ్వాలని కోరారు.

హైదరాబాద్‌శ్రీశైలం(ఎన్‌హెచ్ 765) మార్గంలో 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు పరిధిలో ఉందని, అటవీ అనుమతులు లేక అక్కడ పనులు చేపట్టలేదని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మార్గంలో నిత్యం ఏడువేలకుపైగా వాహన రాకపోకలు సాగిస్తాయని, ఈ నేపథ్యంలో ఆమ్రాబాద్ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతులు మంజూరు చేయాలని కోరారు .మంథని నుంచి సీనియర్ మంత్రి శ్రీధర్‌బాబు ప్రాతినిధ్యం వహిస్తున్నారని, మాజీ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు, మాజీ సభాపతి శ్రీపాదరావు గతంలో ప్రాతినిధ్యం వహించారని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఇప్పటి వరకు జాతీయ రహదారుల చిత్రంలో మంథనికి చోటు దక్కలేదన్నారు. జగిత్యాలపెద్దపల్లిమంథనికాటారం రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కోరారు. తగిన నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఈ రహదారి పూర్తయితే ఎన్‌హెచ్ 565, ఎన్‌హెచ్ 353సీ అనుసంధానమవుతాయని, తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ప్రజలకు అనువుగా ఉంటుందని, దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన కాళేశ్వరం క్షేత్రానికి అనుసంధానత పెరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ కేంద్ర మంత్రికి వివరించారు.

జగిత్యాలకాటారం (130 కి.మీ.), దిండినల్గొండ (100 కి.మీ.), భువనగిరిచిట్యాల (44 కి.మీ), చౌటుప్పల్‌సంగారెడ్డి (182 కి.మీ), మరికల్‌రామసముద్రం (63 కి.మీ.), వనపర్తిమంత్రాలయం (110 కి.మీ.), మన్నెగూడబీదర్ (134 కి.మీ.), కరీంనగర్‌పిట్లం (165 కి.మీ.), ఎర్రవెల్లి క్రాస్ రోడ్‌రాయచూర్ (67 కి.మీ.), కొత్తపల్లిదుద్దెడ (75 కి.మీ.), సారపాకఏటూరు నాగారం (93 కి.మీ.), దుద్దెడరాయగిరి క్రాస్ రోడ్ (63 కి.మీ.), జగ్గయ్యపేటకొత్తగూడెం (100 కి.మీ.), సిరిసిల్లకోరట్ల (65 కి.మీ.), భూత్పూర్‌సిరిగిరిపాడు (166 కి.మీ.), కరీంనగర్‌రాయపట్నం (60 కి.మీ.) మొత్తం 1617 కి.మీ.జాతీయ రహదారులను అప్‌గ్రేడ్ చేయాలి.



# గురుకుల అభ్యర్థుల బాధలు కనిపించడం లేదా?

**- మాజీ మంత్రి హరీశ్‌రావు**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాజకీయాలే పరమావధిగా నడుస్తున్న సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరమని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. సీఎం ఇంటి ముందు మోకాళ్ల మీద నిలబడి ఎన్నిసార్లు అభ్యర్థించినా గురుకుల అభ్యర్థుల మొర ఆలకించకపోవడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

గురుకులాల్లో టీచర్ల కొరత లేకుండా చేసి, విద్యాప్రమాణాలు మరింత పెంచేందుకు గాను, బీఆర్ఎస్ ప్రభుత్వం 9210 టీచర్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టిందని హరీశ్‌రావు వివరించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వ చర్యల వల్ల దాదాపు 2500 పైగా టీచర్ పోస్టులు మిగిలిపోయి, అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, పోస్టులు బ్యాక్‌లాగ్ అవ్వకుండా హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పోస్టులు భర్తీ చేసి, అభ్యర్థులకు, నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# చిట్కుల్ పెద్దచెరువులో చేపలు మృతి

- **చుట్టుపక్కల నుండి వచ్చే రసాయన పదార్థాలే కారణమా..?**
- **శాంపిల్స్ ను సేకరించిన మత్స్య శాఖ అధికారులు**

**పటాన్ చెరు,విశాలభారతి:** వంద ముదిరాజ్ కుటుంబాలు ఆ చెరువుపై, చెరువులో పెరిగే చేపలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కొన్నేళ్ల నుంచి చేపలను అమ్ముకుంటూ బతుకుతున్న ఆ ముదిరాజ్ కుటుంబాల్లో ఉన్న ఫలంగా పిడుగు పడ్డట్టయింది. ఏమైందో ఏమో తెలియదు కానీ ఒక్కసారిగా చెరువులోని చేపలన్నీ చనిపోయి ఒడ్డుకు చేరుకున్నాయి. దీంతో ఆ ముదిరాజ్ లు తీవ్ర ఆవేదన చెందుతూ ప్రభుత్వమే మమ్మల్ని కాపాడాలని వేడుకుంటున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని 230 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న పెద్ద చెరువులో భారీ సంఖ్యలో చేపల మృతి చెందాయి. రెండు రోజుల క్రితం ఒక్కొక్క చేప చనిపోతూ రాగా బుధవారం ఉదయం టన్నుల కొద్ది చేపలు మృతి చెంది ఒడ్డుకు చేరాయి. ఇస్నాపూర్, చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వచ్చే రసాయన వ్యర్థ పదార్థాలు చెరువులో కలవడం వల్లన, మరే ఇతర కారణాలతోనా చేపలు మృతి చెందాయో ముదిరాజ్ లకు అర్థం కాని పరిస్థితి ఉంది. మత్స్య శాఖ అధికారులు పెద్ద చెరువు వద్దకు చేరుకుని చేపల మృతికి గల కారణాలు తెలుసుకునేందుకు శాంపుల్స్ ను సేకరించారు. సుమారు 10 టన్నులకు పైగా చేపలు మృతి చెందడంతో కోటి రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. ఈ చెరువుపైనే ఆధారపడి వంద ముదిరాజ్ కుటుంబాలు జీవిస్తున్నాయని, తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అంచనా వేయాలని కోరినట్లు కాంగ్రెస్ నాయకులు నీలం మధు చెప్పారు. మత్స్య కార్మికులు ఎవరూ అధైర్య పడొద్దని, తాను అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.

# జీవో 46 బాధితులకు న్యాయం చేయండి

- **ఈ విషయంలో సీఎం ప్లేట్ ఫిరాయించాడు**
- **అడ్వకేట్ జనరల్‌తో అబద్ధాలాడిస్తున్నారు**
- **బాధితులకు న్యాయం చేయకుంటే ఉద్యమమే..**
- **బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్ర స్పెషల్ పోలీస్ నియామకాలకు జీవో 46 నుంచి మినహాయింపు కల్పించి, జీవో 46 బాధితులకు తెలంగాణ ప్రభుత్వం న్యాయం చేయాలని బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమే కావాలని వారికి అన్యాయం చేస్తోందని ఆయన విమర్శలు చేశారు. ప్రభుత్వమే బాధితులతో బంతి ఆట ఆడుతోందని మండిపడ్డారు. అమయాక యువతను కాంగ్రెస్ మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. 20 సార్లకు పైగా కోర్టులో వాదనలు వాయిదా పడటం ప్రభుత్వ పుణ్యమేనంటూ విరుచుకుపడ్డారు. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ఈ అంశంపై ప్లేట్ ఫిరాయించాడని విమర్శలు చేశారు. ప్రభుత్వం కావాలని కుట్ర చేస్తుందన్నారు. అడ్వకేట్ జనరల్ తో కూడా అబద్ధాలాడిస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. జీవో 46పై కాంగ్రెస్ వైఖరేంటో స్పష్టంచేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రత్యక్ష, ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ఏడాది కాలంగా తమ హక్కుల కోసం కొట్లాడుతున్న జీవో 46 బాధితులకు సంబధించిన కేసు బుధవారం హైకోర్టులో వాదప్రతివాదనకు వచ్చిందని, కానీ ప్రభుత్వ తరుపు న్యాయవాది, అడ్వకేట్ జనరల్ కృత్రిమ కారణాలు చెప్పి వాయిదా వేయించారంటూ రాకేశ్ రెడ్డి విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం తప్పని కోర్టు తీర్పు రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు. జీవో 46పై ప్రభుత్వం వేసిన కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వం లోని మంత్రులు దుద్దిళ్ల శ్రీధర బాబు, దామోదర్ రాజనర్సింహ ఇటీవల తమ నిరసనలకు తలొగ్గి తూతూ మంత్రంగా ప్రెస్ మీట్ పెట్టారని, అయినా ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి కనీస చలనం లేదన్నారు. మంత్రులిద్దరూ కేవలం కీలు బొమ్మలేనా అంటూ ఎద్దేవాచేశారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కోర్టులో సహజ న్యాయ ప్రక్రియకు అడ్డుపడకుండా జీవో 46 బాధితులకు న్యాయంచేయాలని రాకేశ్ రెడ్డి డిమాండ్ చేశారు. బాధితులకు పరిష్కారం దొరికే వరకు కొట్లాడుతానని ఆయన స్పష్టంచేశారు.



## నిరుపయోగంగా మిగిలిపోతున్న "స్ట్రీట్ వెండర్స్ స్టాల్స్"

- లబ్ధిదారులను ఎంపిక చేసి స్టాల్స్ ను కేటాయించేది ఎప్పుడు ?
- మాజీ వార్డ్ మెంబర్ పల్లె బాలరాజు గౌడ్

**మేడిపల్లి,విశాల భారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన స్ట్రీట్ వెండర్స్ స్టాల్స్ పూర్తయి సంవత్సరాలు కావస్తున్న మున్సిపల్ అధికారులు స్టాల్స్ ను లబ్ధిదారులను ఎంపిక చేసి ఎప్పుడు కేటాయిస్తారని మాజీ వార్డు మెంబర్ పల్లె బాలరాజు గౌడ్ ప్రశ్నించారు.పీర్జాదిగూడ కార్పొరేషన్లోని 15 వ డివిజన్లో సుమారు 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన స్ట్రీట్ వండర్స్ స్టాల్స్ ను ప్రభుత్వ స్థలాన్ని కేటాయించలేదని, పలు కారణాలు చూపుతూ రెవెన్యూ అధికారులు కూల్చివేసిన విషయం మున్సిపల్ అధికారులకు, నాయకులకు,స్థానికులకు విధితమే,ఈ స్ట్రీట్ వెండర్స్ స్టాల్స్ ను లబ్ధిదారులకు కేటాయించకపోవడం పీర్జాదిగూడ కార్పొరేషన్ పాలకమండలి, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమేనని బాలరాజ్ గౌడ్ అన్నారు. 15వ డివిజన్ లో స్ట్రీట్ వెండర్స్ కోసం నిర్మించిన స్టాల్స్ ను నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం ప్రజాధనం వృధాచేయడమేనని అన్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు పూర్తయిన స్ట్రీట్ వెండర్స్ స్టాల్స్ ను లబ్ధిదారులకు అప్పగించి , ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు.వీటిపై కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి స్టాల్స్ కు అర్హులైన వారిని ఎంపిక చేసి లబ్ధిదారులకు అప్పగించాలని ఈ సందర్భంగా బాలరాజు గౌడ్ కోరారు.

## ఏసీబీకి చిక్కిన వెల్దండ ఎస్సై రవి



**కల్వకుర్తి, విశాల భారతి** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల ఎస్సై రవి లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. కేసును నీరుగాడ్చేందుకు ఓ వ్యక్తి వద్ద రూ.50 వేలు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు మంగళవారం రాత్రి పట్టుకున్నారు. కల్వకుర్తి పట్టణంలోని తిలక్ నగర్ కు చెందిన దేరంగుల వెంకటేష్ ఈనెల 17న రాళ్లు పగల గొట్టడానికి వినియోగించే మందు గుండు సామాగ్రిని నిల్వ చేయగా వెల్దండ పోలీసులు పట్టుకున్నారు. కేసు నమోదు చేయకుండా ఉండాలంటే రూ.50 వేలు లంచం ఇవ్వాలని ఎస్సై డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు వెంకటేష్ ఏసీబీని ఆశ్రయించాడు. ఎస్సై సూచన మేరకు ఒప్పందంలో భాగంగా బాధితుడు కల్వకుర్తి పట్టణానికి చెందిన మధ్యవర్తి అంబులెన్స్ డ్రైవర్ విక్రమ్ కు నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అదే సమయంలో వెల్దండ ఎస్సై రవిని అరెస్టు చేశారు.

## భీమ్‌గల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్‌గా నవీన్ కుమార్ బాధ్యతలు




**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగపురి శ్రీనివాస్ బదిలీ అయ్యారు. కొత్తగా భీమ్‌గల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా నవీన్ కుమార్ బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. బదిలీపై భీమ్‌గల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వచ్చిన నాగపురి శ్రీనివాస్ గతంలో డిసిఆర్బి నిర్మల్ లో విధులు నిర్వహించారు.



## ఘనంగా ఎంపీపీకి వీడ్కోలు కార్యక్రమం

- ముగియనున్న ఎంపీపీ, ఎంపీటీసీల పదవి కాలం
- సర్వసభ్య సమావేశం అనంతరం సన్మానం

**చిట్యాల విశాలభారతి:** ఎంపీపీ వెంకటేష్ గౌడ్ పదవి కాలం ముగుస్తున్న సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం అనంతరం అధికారులు ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, ఎంపిటిసి లని ఎంపిడిఓ జయలక్ష్మి సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఎంపీపీ సునీత వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ 5 సంవత్సరాలు ఎంపీపీగా ప్రజలకు సేవలు అందించినందుకు సంతోషంగా ఉందని ఈ 5సం.ల కాలంలో కరోనా పరిస్థితిలో ఎన్నో ప్రజలకు నిస్వార్ధంగా సాయం అందజేస్తూ వచ్చానని, నా శక్తి మేరకు గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి పనులకై నిధులు తీసుకురావడానికి కృషి చేశానని అన్నారు. రాజకీయాలన్నాక పదవీవరమణ సహజమేనని రాజకీయాలకతీతంగా ఎంపిటిసి లు అధికారులతో కలిసిమెలిసి పనిచేసినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రయాణంలో సహకారం అందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, పత్రికా ప్రతినిధులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అనంతరం పలువురు ఎంపీటీసీలు అధికారులు మాట్లాడుతూ అందరినీ సమానంగా చూస్తూ నిత్యం అభివృద్ధి గురించి ఆలోచిస్తూ మండలాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయలక్ష్మి, వైస్ ఎంపీపీ మరల అలివేలు, జడ్పిటిసి సుంకరి దనమ్మ యాదగిరి, పిఎసిఎస్ చైర్మన్ రఘు మారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎంపిటిసిలు మొసిన్ దేవరపల్లి సత్తిరెడ్డి, పెద్ద బోయిన సత్తయ్య యాదవ్, దుబ్బ పద్మ కుమారస్వామి, ముద్దసాని నీతా రమణా రెడ్డి, ఏళ్ల ప్రభావతి సత్యనారాయణ రెడ్డి, దేశ బోయిన స్వరూప నరసింహ, అంజమ్మ స్వామి, గొలనుకొండ దశరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపి ఆధ్వర్యంలో పాఠశాలల బంద్

**షాబాద్ విశాల భారతి** రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని బుధవారం ఏబీవిపి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా షాబాద్ మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కారు విద్యారంగం పై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభం అయి పది నుంచి పదిహేను రోజులు పూర్తయిన ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గు చేటని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది అని తెలిపారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలి అని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక సదుపాయాలు కల్పించాలని, మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి విజయ్ కుమార్, ప్రవీణ్, సంగమేశ్వర్, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు పాతర ప్రచారాల జాతర

- రంగురంగుల బ్రోచర్ లతో ప్రచారాలు
- అడ్మిషన్స్ పేరుతో లక్షల్లో దోపిడీ
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ముందు ధర్నా



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం నిబంధనలను పాతర వేస్తూ ప్రచారాల జాతర చేస్తున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రంగారెడ్డి జిల్లా కమిటీ కార్యదర్శి శంకర్ ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని బొంగులూరు శ్రీ చైతన్య కళాశాలకు ఎలాంటి పర్మిషన్ లేకుండా అడ్మిషన్లు తీసుకొని క్లాసులో నిర్వహిస్తున్నారని కళాశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ ఎలాంటి పర్మిషన్ లేకుండా విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేసి అడ్మిషన్ తీసుకున్న శ్రీ చైతన్య యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అసంపూర్తిగా ఉన్న బిల్డింగ్ లో తరగతులు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. రంగురంగుల బ్రోచర్ లతో ప్రచారాలు చేస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని ఆయన కోరారు. గతంలో పలుమార్లు ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నేటికీ స్పందించకపోవడం చూస్తే కార్పొరేట్ శ్రీ చైతన్యకు ఇంటర్ బోర్డు అధికారులు కొమ్ముగాస్తున్నట్టుగా అనిపిస్తుందన్నారు. అలాగే జిల్లా విద్యాధికారి కి పలుమార్లు విన్నవించుకున్నారు స్పందించకుండా శ్రీ చైతన్య యాజమాన్యానికి అంటిపెట్టుకొని ఉన్నట్టుగా కళ్ళకు అద్దినట్టు కనిపిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థలను పెంచి పోషిస్తుందని అన్నారు. ప్రభుత్వ అనుమతులు లేనటువంటి శ్రీ చైతన్య కళాశాలముందు శాంతియుతంగా ధర్నా చేస్తున్న పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని అన్నారు. అరెస్టుతో ఈ ఉద్యమం ఆగదని ఈ యొక్క కళాశాల సీజ్ చేసేంతవరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో త్వరలో పోరాటం ఇంకా ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.



## ఏబీవీపి ఆధ్వర్యంలో పాఠశాలల బంద్

- విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడంలో సర్కార్ విఫలం
- ఫీజులను నియంత్రణ చట్టం తీసుకురావాలి
- ఏబీవీపి గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ వంగ సంజీవ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని,ప్రైవేట్,కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని బుధవారం ఏబీవిపి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు ఇవ్వడం తో యాచారం ,ఇబ్రహీంపట్నం, మంచాల,బొంగులూరు ప్రాంతల్లో ఉన్న ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలను ఏబీవీపి నేతలు బందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపి గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ వంగ సంజీవ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సర్కారు విద్యారంగం పై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభం అయి రోజులు గడుస్తున్న ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గు చేటని,ప్రభుత్వ పాఠశాలల్లో కనీస,మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రైవేట్,కార్పోరేట్ విద్యాసంస్థల్లో రూ. లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని తెలిపారు. ప్రైవేట్,కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని,ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలని, అన్నారు. ఓకె ఒక్క ఎంఈవో కు నాలుగేసి మండలాలు ఇంచార్జి ఉన్నారని అన్నారు. ఖాళీగా ఉన్న డీఈవో,ఎంఈవో పోస్టు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతగోని శివ కృష్ణ,జగదీష్, మించ సందీప్,నగర కార్యదర్శి మహేందర్,పవన్, రవితేజ,గణేష్, శ్రీకాంత,రాఘవ్,కార్తీక్, ప్రశాంత్,మనీ,గణేష్,ఆదర్శ తదితరులు పాల్గొన్నారు

## విద్యారంగంపై సవతి తల్లి ప్రేమ తగదు

- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల పవన్ కుమార్
- ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్



**పటాన్ చెరు,విశాలభారతి:**రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని బుధవారం ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు ఇచ్చారు. దీనిలో భాగంగా పటాన్ చెరు పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసి వేయించారు. అనంతరం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల పవన్ కుమార్ మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి సర్కారు విద్యారంగంపై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభం అయ్యి పది నుంచి పదిహేను రోజులు పూర్తయిన ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించక పోవడం సిగ్గు చేటని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారి పరోక్షంగా వారికి సహకరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు ఉచిత విద్య అందకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలి అని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేదల కోసం 25సీట్లు కేటాయించాలని, ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టు భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్, స్కావెంజర్ పోస్టుల ను భర్తీ చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ సభ్యులు సాత్విక్, రోహిత్, నిహంత్, ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంకెన్నాళ్లీ అక్రమ కేసులు

- అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి
- సాదుల శ్రీనివాస్ డిమాండ్




**మహబూబాబాద్,విశాలభారతి:** జిల్లా కేంద్రంలో నూతన కలెక్టరేట్ నిర్మాణానికి సాలార్ తండా గిరిజన రైతుల భూములు అక్రమంగా లాక్కుంటుంటే సిపిఐ సిపిఎం నేతలు అండగా నిలిచి గిరిజన రైతుల కోసం ఉద్యమిస్తే అక్రమంగా కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని అన్నారు. నాటి పోరాటం దృష్ట్యా గిరిజన రైతులకు ఎకరాకు 21 లక్షల నష్టపరిహారం నాడు చెల్లించారన్నారు ఇది పోరాట ఫలితంగా రైతులకు దక్కిన ప్రతిఫలం అన్నారు. అయినా ఇంకా వామపక్ష నేతలు రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయడంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేయలేదన్నారు వచ్చిన నూతన ప్రభుత్వం అయినా అక్రమ కేసులను ఎత్తివేయాలని పిలుపునిచ్చారు. కలెక్టరేట్ కోసం భూమి ఇచ్చిన ఇంకా కొంతమంది రైతులు ఇప్పటికీ నష్టపరిహారం రాక కోర్టుల చుట్టూ ప్రదిక్షణాలు చేస్తున్నారన్నారు. వారికి కూడా నష్టపరిహారం అందించి న్యాయం చేయాలన్నారు అదేవిధంగా నేతలపై రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నేడు కోర్టుకు హాజరైన వారిలో బానోతు మంగ్యా ధారావత్ బాలు భూక్యా వీరు భూక్య సురేందర్ హాజరైనారు.



## జూనియర్ కాలేజీని సందర్శించిన ఎమ్మెల్యే

- విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**భద్రాచలం, విశాలభారతి:** స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను ఈ కాలేజీలో చదివి డాక్టర్ను అయ్యానని మీరు కూడా మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. కాలేజీ చదువులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని కళాశాల ప్రిన్సిపల్, సిబ్బందికి ఆయన తెలిపారు. జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల చదువులను చెప్పే విధానాన్ని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు అందజేశారు. అనంతరం బీసీ హాస్టల్ను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకుని విద్యార్థుల వసతి వసతి గృహంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్య ఎంతో మేలు చేస్తుందని ప్రభుత్వం విద్య అభ్యసించేందుకు విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కళాశాల, పాఠశాలలో వసతి గృహాల్లో కల్పిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## డెయిరీ ఉత్పత్తిదారుల సంఘాన్ని సందర్శించిన నాబార్డ్ డీజీఎం

**పెగడపల్లి, విశాల భారతి:** మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పొన్నగుట్ట డెయిరీ ఉత్పత్తిదారుల సంఘాన్ని నాబార్డ్ హైదరాబాద్ ఆర్వో నుండి విచ్చేసిన డీజీఎం బొల్ల శ్రీనివాసులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరీ ఎపిఓ ద్వారా రైతులు మంచి అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని తెలిపారు. ఎల్లాపూర్, రాజారాంపల్లి, నామాపూర్, పగడపల్లి, నక్కపల్లి గ్రామాలలోని రైతులతో ఈ ఎఫ్ఈఓ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాబార్డ్ డీజీఎం బోళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు డైరీ అనుబంధ వ్యవసాయ ఉత్పత్తులు ఈ డైరీ ఎపిఓ ద్వారా బల్క్ కూలింగ్ సెంటర్, ప్యాకింగ్ లేబులింగ్ మార్కెటింగ్ వీటితోపాటు విలువన ఆధారిత ఉత్పత్తులు పెరుగు, బాదం, మిల్క్ స్వీట్స్ తయారీ లాంటి ఉత్పత్తులను పొన్నగుట్ట డైరీ కంపెనీ ద్వారా మార్కెటింగ్ చేసుకొనవచ్చన్నారు. ఈ కంపెనీలో ఇప్పటి వరకు 150మంది రైతులకు షేర్ సర్టిఫికెట్స్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే వారు 500మంది రైతులను టార్గెట్ గా చేసుకొని వాటి ఉత్పత్తులను పొన్నగుట్ట బ్రాండ్ పేరుతో మార్కెటింగ్ చేసుకొని అధిక లాభాలను కంపెనీకి చేకూర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 60మంది రైతులు, జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి సంపత్ కుమార్,జన వికాస ప్రతినిధి రాజు ఎపిఓ డైరెక్టర్లు, చైర్మన్ తదితరులు పాల్గొన్నారు

## నాలుగు ఇసుక లారీలపై కేసు నమోదు

- అతివేగంగా లారీలు నడిపితే చట్టపరమైన చర్యలు
- పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్



**వాజేడు విశాలభారతి:** మండల పరిధిలోని పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ పెట్రోలింగ్ చేస్తుండగా అధిక ఇసుక లోడుతో అతివేగంగా ప్రజలకు హాని కలిగించే విధంగా వెళ్లే నాలుగు లారీలను అదుపులోకి తీసుకొని లారి డ్రైవర్లు తమ వివరాలను అడిగి తెలుసుకోని కేసు నమోదు చేశారు. ఇసుక అధిక లోడుతో అతివేగంగా లారీలను నడిపినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

## శాలిగౌరారం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

**శాలిగౌరారం,విశాలభారతి:**ల యన్స్ క్లబ్ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డెంకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా మారోజు వెంకటాచారి, కోశాధికారి గా వడ్లకొండ బిక్షం, ఉపాధ్యక్షులు 1చామల మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు 2 రాపాక రాజు,సలహాదారులురామడుగు వెంకట్రామశర్మ, ఆకవరం అశోకచారి, నిమ్మల ఆంజనేయులు,లీడర్ షిఫ్ మెంబర్ గా గుజలాల్ శేఖర్ బాబు,మెంబర్ షిప్ మెంబర్ గా చిర్రబోయిన శ్రీనివాస్,సర్వీస్ మెంబర్ గా బచ్చు ఆంజనేయులు,మార్కెటింగ్ మెంబర్ గా మురారిశెట్టి కరుణాకర్,ఎక్స్ టెన్షన్ మెంబర్ గా యంగలి రామకృష్ణ, మహిళా ప్రతినిధిగా యారాల పద్మ, కోఆర్డినేటర్ గా మారం వేణుగోపాల్ రెడ్డి లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమం లో లయన్స్ పెద్దలు ఎర్రశంబులింగా రెడ్డి,రావిరాల అశోక్, బాణాల రాంరెడ్డి, గంట అంజిరెడ్డి, బుడిగె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# జైళ్ల శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ప్రారంభం

- జిల్లా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సమయామిశ్రా

**సూర్యాపేట, విశాలభారతి:** రూరల్ మండలంలోని ఇమాంపేట వద్ద జైలు శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పెట్రోల్ బంకును బుధవారం జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్ర ,జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి సౌమ్య మిశ్రా బంక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ జైళ్ళ శాఖ ద్వారా పెట్రోల్ బంకులు మొదటగా ఉమ్మడి రాష్ట్రంలో కడప జిల్లాలో మొదటి బంకు ప్రారంభమై ఇప్పటికీ 30 పెట్రోల్ బంకులను ప్రారంభించి నడుపుతున్నట్లు మిశ్ర పేర్కొన్నారు. సూర్యాపేట రూరల్ మండలంలోని ఇమాంపేటలో ప్రారంభించిన బంకు జైళ్ళ శాఖ ఆధ్వర్యంలో ఖైదీల ద్వారా ఈ బంకులను నిర్వహిస్తూ, ఖైదీలకు ఉపాధి కల్పిస్తూ, ఖైదీలలో పరివర్తన తీసుకువస్తూ ,వారి కి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆసరాగా నిలుస్తున్నామని మిశ్రా తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ ప్రజలకు పెట్రోల్ బంకు ద్వారా నాణ్యమైన పెట్రోల్ డీజిల్ అందించాలని ప్రభుత్వం జైళ్ళ శాఖ ద్వారా బంకులు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఖైదీలకు సత్ప్రవర్తన ముఖ్యమని ,జైలు శాఖ ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులు ఈ ప్రాంత వారికి ఇతర ప్రాంతాల వారికి కూడా నాణ్యమైన పెట్రోల్ డీజిల్ అందించి మెరుగైన సేవలు అందించాలని ,మంచి పేరు తేవాలని కలెక్టర్ పేర్కొన్నారు. తప్పు చేసిన వారిని మంచి మార్గంలో నడపాలి అన్నది ప్రభుత్వ లక్ష్యం అని సమాజం తీరుపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జైలు శాఖ ఐజి ఎన్ మురళి బాబు, ఎడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పి రాములు, ఇంజన్ ఆయిల్ డివిజిల్ రిటైల్ సేల్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ యస్ శ్రీకాంత్, జిల్లా సబ్ జైలు అధికారి ఆర్ శోభన్ బాబు పాల్గొన్నారు.




# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

- చివరి సమావేశంలో పలువురు అధికారుల గైర్హాజరీ
- పలు సమస్యలపై అధికారులని నిలదీసిన ఎంపిటిసిలు

**చిట్యాల, విశాలభారతి:** మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు పలు అంశాలపై చర్చించారు. చివరి సర్వసభ్య సమావేశం కావడంతో సాదాసీదాగానే నిర్వహించారు.చివరి సమావేశం అనుకున్నారో ఏమో కొందరు అధికారులు సమయపాలన పాటించలేదు. కొందరు అధికారులైతే మధ్యలోనే వెళ్లిపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తుంది. ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని వెలిమినేడు ఎంపిటిసిలు దేశబోయిన స్వరూప నరసింహ, దేవరపల్లి సత్తిరెడ్డిలు అధికారులని నిలదీశారు. వెలిమినేడు లోని 75 సర్వే నెంబర్ లో స్వామి అశేషానంద సరస్వతి గోశాల పేరు మీద 2ఎకరాలు గోశాల రిజిస్ట్రేషన్ చేసుకొని నిరుపయోగంగా ఉంచారని అధికారులు విచారణ చేసి సదరు స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని కోరారు. దీనికి ఎమ్మార్వో జీ. కృష్ణ స్పందిస్తూ కచ్చితంగా విచారణ చేస్తామని హామీ ఇచ్చారు. చివరి సమావేశం కావడంతో ప్రజాప్రతినిధులు అన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి ఆసక్తి చూపకపోవడంతో కేవలం గంటలోనే సర్వసభ్య సమావేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయలక్ష్మి, ఎమ్మార్వో కృష్ణ, వైస్ ఎంపీపీ మర్ల అలివేలు రాంరెడ్డి, ఎంఈఓ కుకుట్ల నరసింహ, ఎంపీ ఓ సత్యనారాయణ, ఏపీఓ శ్రీలత, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ రఘుమారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మోసిన్, ఎంపీటీసీలు దేవరపల్లి సత్తిరెడ్డి, పెద్ద బోయిన సత్తయ్య యాదవ్, దుబ్బ పద్మ కుమారస్వామి, దేశబోయిన స్వరూప నర్సింహ, ముద్దసాని నీతా రమణారెడ్డి, ఏళ్ల ప్రభావతి సత్యనారాయణ రెడ్డి, గోలనుకొండ దశరథ, పలు శాఖల అధికారులు, సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- అందరికీ వైద్యం అందుబాటులో ఉండాలి
- ఆసుపత్రి యాజమాన్యం చొరవ తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, విశాలభారతి:** పట్టణంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో ఆసుపత్రిలో ప్రజలకి అవసమైన అన్ని వ్యాధులకి చికిత్స నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా ఆసుపత్రిలోని మెయిల్ సర్జికల్ వర్డ్ రేడియాలజీ హమ్ క్యాజువాలిటీ డిఈఐసి డయాలసిస్ ఇతర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని వార్డులలో వివిధ విభాగాలలోని అవుట్ పేషేంట్, ఇన్ పేషేంట్ వార్డులలో, ఆరోగ్య శ్రీ వార్డులలో ఎన్ని బెడ్స్ ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజలకు అవసరాలకి అందుబాటులో అన్నిరకాల వ్యాధులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆసుపత్రికి కావాల్సిన పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి వెంకట్ రాములు, ఆర్ఎంఓ డాక్టర్ బి జగదీశ్వర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రహదారి ఆక్రమిత విస్తరణ పనులు చేపట్టడం అభినందనీయం

- సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న



**పినపాక, విశాలభారతి:** ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో డ్రైనేజీ వరకు రహదారి ఆక్రమిత విస్తరణ పనులు చేపట్టడం వలన ప్రమాదాలు తగ్గుతాయని సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న అన్నారు. ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ వరకు నిర్మాణాలు రావడంతో గతంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడే వారిని అనేకమార్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆక్రమిత రహదారి విస్తరణ పనులు నిర్వహించడం అభినందనీయమని ఎంపీవోను కొనియాడారు. ఎంపీ ఓ పినపాక మండలానికి వచ్చి సంవత్సర కాలంలోనే అనేక సమస్యలను పరిష్కరించారన్నారు. గ్రామపంచాయతీలో సమస్యలు తెలపగానే ఆ ప్రాంతంలోని సమస్యలను స్వయంగా వెళ్లి పరిశీలించి చాలావరకు పరిష్కార మార్గం చూపారన్నారు. వలస ఆదివాసి గ్రామాల్లో సైతం ఆయన పర్యటించి తాగునీరు అందించారని కోరారు. రహదారి విస్తరణ పనులు అభినందనీయమే అని కానీ ఈ విస్తరణ పనులు పారదర్శకంగా నడవాలన్నారు. కొన్నిచోట్ల ఎక్కువ కొన్ని చోట్ల తక్కువ కొలతతో జరిగితే ఖచ్చితంగా ఎంపీను ప్రశ్నిస్తామన్నారు.

# గ్రామాలలో పారిశుధ్యంపై దృష్టి సారించాలి

- అధికారులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**వనపర్తి, విశాల భారతి:** గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఐ .డి ఓ సి సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, ఎంపీఒ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్యం, ఉపాధిహామీ, స్వచ్ఛ భారత్, హరితహారం కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు. గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇంటింటి చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పకడ్బందీగా అమలు జరిగేందుకు ప్రత్యేక అధికారులు వారంలో మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ నల్లాల సర్వే పూర్తి అయినట్లు ప్రతి గ్రామ పంచాయతీ నుండి ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సిందిగా ఆదేశించారు.

**హరిత హారం:**

ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో 18 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, లక్ష్యం పూర్తి చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఉన్న రోడ్లకు ఇరువైపులా పెద్ద మొక్కలు నాటించాలని ఆదేశించారు. అన్ని చోట్లా 6 అడుగుల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గన్ వార్, జెడ్పి సీఈవో యాదయ్య, డిఆర్డిఏ పిడి ఉమాదేవి, డిపిఒ కే. రమణ మూర్తి, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీలను తనిఖీ చేసిన డిపిఓ

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని పలు గ్రామ పంచాయతీలను బుధవారం డిపిఓ లక్ష్మీ రమాకాంత్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ రికార్డులను.. గ్రామాల్లోని నర్సరీ పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. పన్నులు వసూలు రికార్డులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల సక్రమంగా నిర్వహించినందుకు అభినందించారు. వీరితో ఎంపీఓ నాగరాజ్, పంచాయతీ కార్యదర్శి మధు ఉన్నారు.



# ఆర్థిక సాయం అందజేసిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

**దేవరుప్పుల, విశాలభారతి:** ధర్మగడ్డ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మూఢ శంకర్ ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్ళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట మండల యూత్ అధ్యక్షుడు అనిల్ కుమార్, కామారెడ్డి గూడెం ఎంపీటీసీ మహ్మద్ జాకీర్,మండల నాయకులు రెడ్డి రాజుల రమేష్,తోటకూరి రమేష్,మాసంపల్లి మహేందర్,బట్ట యాదగిరి,శ్రీను,అంజయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్యా యాదన్న, గూగులోతు తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా సంగి రాజు



**దేవరుప్పుల, విశాలభారతి** మండలంలోని పెద్దమదూరు గ్రామానికి చెందిన సంగి రాజును బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షులు జంగా రాజా వెంకట నరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సంగి రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినందున పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియమాకానికి సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్ గౌడ్, జిల్లా మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# అవార్డు గ్రహితకి సన్మానం చేసిన పాలకుర్తి వాసులు

**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలోని శ్రీ చండీ పరమేశ్వరి పీఠాధిపతి అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతికి న్యూఢిల్లీలో జరిగిన ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ కాన్వకేషన్ జ్యోతిష్యంలో కొన్ని సంవత్సరాలుగా చేసిన కృషికి గాను ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్స్లెన్స్ అవార్డుతో పాటుగా జ్యోతిష్య భీష్మ బిరుదు పొందిన సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ చండీ పరమేశ్వరి పీఠం కేంద్రం ఆఫీసులో పాలకుర్తికి చెందిన భక్తజన బంధువులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి రత్నాకర్, రమేష్ చిలుకమరి సోమేశ్వర్, వరప్రసాద్, భాస్కర్, మూర్తి , కూరగాయల కుమార్, బేకరీ కుమార్,ముతోజు రాజు, పొన్నాల శోభన్,తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన

**భీమదేవరపల్లి విశాల భారతి**మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా మండలంలోని వంగర పి హెచ్ సి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై తో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయిబాబు మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ వినియోగం సమాజంలో అతిపెద్ద సమస్యగా మారిందని ముఖ్యంగా మండలిలోని యువత వాటి బారిన పడకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెడు స్నేహాల వల్ల మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత తమ భవిష్యత్తును తామే నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల అమ్మకాలు వినియోగం వంటివి గుర్తిస్తే స్టేషన్ కి సమాచారం అందించాలని కోరారు. డాక్టర్ రెహమాన్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే జీవితం ఉన్నతమైన స్థానాన్ని దక్కించుకుంటారని లేకపోతే జీవితాలను అంధకారంలోకి నెట్టవేయబడతాయని అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది వైద్య సిబ్బంది కే ఎల్ ఎన్ స్వామి, స్వరూప శ్యామల తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులు రక్షణ కవచాలతో పని చేయండి

- పారిశుద్ధ కార్మికుల ఆరోగ్యంపై జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
- పారిశుద్ధ్యం లోపిస్తే అధికారులపై చర్యలు

**వనపర్తి , విశాల భారతి:**మున్సిపాలిటీల పరిధిలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి వనపర్తి, కొత్తకోట మున్సిపాలిటీలలో పర్యటించి పారిశుద్యాన్ని పరిశీలించారు. శానిటేషన్ సిబ్బంది హాజరుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పురపాలికల పరిధిలో ప్రధాన మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని మునిసిపల్ కమిషనర్లకు ఆదేశించారు. కాలువల్లో నీరు ఎక్కడా నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. వనపర్తి పురపాలిక పరిధిలో గాంధీచౌక్ ప్రాంతంలో ఉన్న ప్రధాన మురుగు కాలువ, కొత్తకోట పురపాలిక పరిధిలోని బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ప్రధాన కాలువల నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు. శానిటేషన్ సిబ్బంది మురుగు కాలువలను శుభ్రపరచే సమయంలో గ్లౌస్, బూట్లు ధరించాలని చెప్పారు. పురాల్లో పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

**నర్సరీల పరిశీలన:**

వనపర్తిలోని శ్రీనివాసపురంలో ఉన్న నర్సరీని, కొత్తకోట పట్టణంలో ఉన్న నర్సరీని కలెక్టర్ పరిశీలించారు. నర్సరీలలో స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. నర్సరీలలో ఉన్న పెద్ద మొక్కలను అవసరమైన చోట నాటించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మునిసిపల్ ఏఈలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ యాదయ్య, మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడి తల్లి మృతి

- పరామర్శించిన ఎమ్మెల్యే

**శాలిగౌరారం, విశాలభారతి:** మండల పరిధిలోని అడ్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు , మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య తల్లి భూపతి బక్కమ్మ అనారోగ్యంతో బుధవారం రోజు మృతి చెందారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అడ్లూరు గ్రామానికి చేరుకొని మృతురాలి పార్థివ దేహానికి పూలమాలవేసి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ , మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నిమ్మల కృష్ణయ్య , వేముల గోపీనాథ్ , నల్లగొండ శ్రీను, గరిగంటి శంకర్, మిర్యాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై ఆలోచించాలి

- రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్

**సూర్యాపేట, విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై పునరాలోచించాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజిస్ట్రేషన్ చార్జీలను గత ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. తిరిగి నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచితే సామాన్య ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు కానుందని వివరించారు. మార్కెట్ విలువలు పెరగడం వల్ల సామాన్య ప్రజలకు బిల్డింగ్ పర్మిషన్ తో పాటు ఎల్ ఆర్ ఎస్ కు విపరీతంగా డబ్బులు ఖర్చు అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ రేట్లు పెంచడంతో సామాన్య ప్రజలు కనీసం ఇంటిని నిర్మించుకునే పరిస్థితిలో ఉండలేరని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న చార్జీలని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎల్ అర్ ఎస్ కోసం ఆన్లైన్లో 10,000 రూపాయలు చెల్లించిన వారికి మున్సిపాలిటీ అధికారులు ఆప్షన్ తీసుకోవట్లేదని చెబుతున్నారని,అవి కూడా ఎల్ఆర్ఎస్ పెండింగ్ లేకుండా రెగ్యులర్ చేసేటట్టు ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కొరకు వెయ్యి రూపాయలు కట్టినవే అమలు చేస్తున్నారని, పదవేల రూపాయలు కట్టినవి అమలు చేయట్లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలకు పరామర్శించిన మంత్రి తుమ్మల

**మణుగూరు, విశాలభారతి:** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మణుగూరు పర్యటనలో భాగంగా పలు కుటుంబాలను పరామర్శించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి రాములమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించారు. వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వగృహానికి వచ్చి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లులకు వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియజేసి రాములమ్మ చిత్రపటానికి పూలమాల శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మండల పరిధిలోని కూనవరం గ్రామ పంచాయతీలో గల కూనవరం గ్రామానికి చెందిన పద్మశ్రీ సకిని రామచంద్రయ్య స్వగ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెబుతూ మీరు మనోధైర్యం కోల్పోవద్దని మీకు అండగా నేను ఉంటానని వారి కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరించాలి

■ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి



**సూర్యాపేట, విశాలభారతి:** లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరించాలని మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ సూర్యాపేట 51వ కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో సూర్యాపేట లయనక్లబ్ అధ్యక్షులుగా కొండపల్లి లక్ష్మారెడ్డి, సెక్రటరీగా వెంపటి శభరీనాథ్, కోశాధికారిగా మీలా వంశీలచే ప్రమాణస్వీకారం చేయించి మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందన్నారు. గత కార్యవర్గం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందిందని అలాగే నూతన కార్యవర్గం కూడా రెట్టింపు సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్లబ్ సభ్యులను అభినందిస్తూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ జై.జగన్మోహన్ రేడ్డి, గోలి అమరేందర్రెడ్డి ఇతర సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు



## ఆరోగ్య కేంద్రాన్ని అకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

**వాజేడు, విశాలభారతి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐటిడిఏ ఎటునాగారం డిప్యూటీ డిఎం హెచ్ఓ అకస్మాత తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు గర్భిణీ స్త్రీలు డెలివరీ అయినారు. వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా వస్తున్న రోగులకు వ్యాధుల గురించి ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమతంగా ఉండాలని సూచించారు. వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని మారుమూరు గ్రామ పంచాయితీలో దోమల మందు పిచికారు కార్యక్రమాన్ని డిఎం హెచ్వో పరిశీలించారు. ప్రతి ఇంటికి దోమల మందు పిచికారు చేయాలని ప్రతి ఇంటి పరిధిలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సలహాలు ఇచ్చారు.



## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సూర్యాపేట, విశాలభారతి:** ఐఎఫ్టి యుజిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భవన నిర్మాణ, హమాలీ, కేజీబీవీ, గ్రామపంచాయతీ, కార్మికులతో బుధవారం సూర్యాపేట కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మెమోరండం అందజేశారు. ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ రేట్ వద్ద కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఐఎఫ్టి యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కామళ్ళ నవీన్, గంట నాగయ్య పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హమాలీ, భవన నిర్మాణ, కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్ వర్కర్స్, గ్రామపంచాయతీ,మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన కనీస వేతనాల 73 జీవోలను గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దశాబ్దం పూర్తయిన కార్మికుల బతుకులు ఎక్కడ వేసిన అక్కడ గొంగడిలా తయారయ్యాయని విమర్శించారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శులు వీ. నరసింహారావు, దేశోజు మధు, ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

**భీమదేవరపల్లి విశాల భారతి** భర్తతో గొడవ పడి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వివాహిత అదృశ్యమైన ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం ఎనగందుల నాగమణి కొత్తకొండ గ్రామం నుంచి 19న బుధవారం రోజున ఎనగందుల రాజు పెద్ద కుమార్తెను హాస్టల్లో పంపించి మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా భార్య కనిపించలేదు. ఇదే రోజు భర్తతో గొడవ పడడంతో ఇంట్లో సమాచారం ఇవ్వకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లింది. పలు చోట్ల ఆమె కోసం వెతికినా ఆచూకి లభించలేదు. భర్త రాజు ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## జీహెచ్ఎంసీలో కంటోన్మెంట్ విలీనం కోసం కేంద్రం పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచింది

■ ఎమ్మెల్యే శ్రీగణేష్


**విశాలభారతి,కంటోన్మెంట్ :** కంటోన్మెంట్ పరిధిలో ఉన్న సివిల్ ప్రాంతాలను మున్సిపాలిటీలలో విలీనం చేసే విధి విధానాలపై కేంద్ర రక్షణశాఖ కార్యదర్శి ఎ.గిరిధర్ మంగళవారం వివిధ రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు..ఈ సందర్భంగా కంటోన్మెంట్ వికాస్ మంచ్ సంస్థ పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ను కలిసి వీలిన అంశం పైన విస్తృతంగా చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఈ అంశం పైన ప్రత్యేక దృష్టి పెట్టి,కేంద్ర రక్షణ శాఖతో మాట్లాడినట్లు, కంటోన్మెంట్ శాసన సభ్యులుగా కంటోన్మెంట్ బోర్డును వీలినం చేయాలని కేంద్రం పై పదేపదే ఒత్తిడి పెంచారాని స్పష్టం చేశారు.,రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ అంశం పైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపిన ఆయన తొందరలోనే వీలినం పూర్తి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో వికాస్ మంచ్ సంస్థ సభ్యులందరూ పాల్గొన్నారు.

కలెక్టర్ అనుదీప్ తో ఎమ్మెల్యే శ్రీగణేష్ భేటీ,లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించండి

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గారిని లక్డీకపూల్‌లోని ఆయన ఛాంబర్‌లో కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలో మారేడుపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలని కోరారు. కంటోన్మెంట్ నియోజకవర్గం బడ్జెట్ గురించి చర్చించారు, ప్రభుత్వ పాఠశాలలు,ప్రభుత్వ ఆసుపత్రిలు, అంగన్వాడి కేంద్రాలలో అన్ని రకాల మౌలిక వసతులతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో మరిన్ని బస్తీ దావఖానాలు, అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు నివేదిక అందించారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని శ్రీగణేష్ వివరించారు.

## గీత కార్మికుల బతుకులు మారేది ఎప్పుడు...?

■ గీత కార్మికులకు 5ఎకరాల భూమిని కేటాయించాలి..



**చిగురుమామిడి, విశాల భారతి:** కొన్ని వందల సంవత్సరాల క్రితం కల్లు గీత వృత్తి ఏర్పడిందని, కల్లు గీత వృత్తిని నమ్ముకుని తెలంగాణ రాష్ట్రంలో కొన్ని వేల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారని, వారి బతుకులు మార్చేది ఎవరని, వారి బ్రతుకులు మారేది ఎప్పుడు అని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర పరశురామ్ గౌడ్ తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో బుర్ర పరశురాం గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ గౌడ్ అంటే కళ్ళు.. కళ్ళు అంటే గౌడ్ అనేది నాడు ఎంతో ప్రజలతో విడదీయరాని బంధం ఉండేదన్నారు. ఆ రోజుల్లో కళ్ళు వృత్తికి గౌడు అనే గీత కార్మికులకు ఎంతో గౌరవం మర్యాదలు ఉండేవాన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితులు భిన్నంగా మారాయని చెప్పారు. ప్రమాదమని తెలిసినా గీత వృత్తినే నమ్ముకుని తాడి చెట్లు ఎక్కుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజు ఎక్కడో ఒక గ్రామంలో చెట్టుపై నుండి పడి మరణించడం చేతులు విరగడం నడుము విరగడం శాశ్వతంగా ఏ పని చేసుకోలేని విధంగా మారి కొన్ని వేల కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కులు కోల్పోయి కుటుంబాలు వారి పిల్లలను పోషించలేక నరకయాతన అనుభవిస్తున్నారని బుర్ర పరశురాములు చెప్పారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత వృత్తిదారుల గురించి ఆలోచించి ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల పట్టా భూమి మంజూరు చేసి, 5లక్షల బదులు 10లక్షలు చనిపోయిన కల్లుగీత కార్మికునికి ఎక్స్గ్రేషియా మంజూరు చేయాలని పరశురాముడు డిమాండ్ చేశారు. తాటి చెట్టు పై నుండి పడి గాయాలై హాస్పిటల్ లో అడ్మిట్ అయితే లక్ష రూపాయల తాటి కార్పోరేషన్ నుండి వెంటనే మంజూరు చేయాలన్నారు. గీత కార్మికుల సమస్యల గురించి త్వరలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వారి సూచన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రికి సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నాయకత్వంలో కలిసి వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని బుర్ర పరశురాములు గౌడ్ తెలిపారు.



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

■ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**సూర్యాపేట, విశాలభారతి:** యువత మత్తు పదార్థాలకు లోనవ్వకుండా దూరంగా ఉండాలని, ఆదిశగా అనుబంధ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాలు అక్రమ రవాణా, వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మహిళ శిశు సంక్షేమ, వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద నుండి సద్దల చెరువు ట్యాంక్ బ్యాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం కొత్త బస్టాండ్ నుంచి గాంధీ బొమ్మ , ఎంజీ రోడ్డు, సద్దలచెరువు వరకు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం 2024 సందర్భంగా జిల్లాలో మహిళ,శిశు,వికలాంగులు, వయోవృద్ధులు ,ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ అలాగే జిల్లా పోలీస్ శాఖ ,జిల్లా ఎక్సైజ్ శాఖల యాంటి నార్కోటిక్స్ బ్యూరో, వారి ఆధ్వర్యంలో జిల్లాలోని విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ యం నాగేశ్వరావు, డీఎ స్పీ రవికుమార్, డి.యం హెచ్ ఓ కోట చలం,డిఐఈవో కృష్ణయ్య డ్రగ్ ఇన్స్పెక్టర్, ఎక్సైజ్ జిల్లా ఆఫీసర్ లక్ష్మ నాయక్, అధ్యాపకులు పాల్గొన్నారు.



## డెక్కన్ సిమెంట్స్‌లో విద్యుత్ భద్రత వారోత్సవాలు

**పాలకీడు, విశాలభారతి:** మండలం కేంద్రంలోని భవాని పురంలో సున్నపు రాయి గని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారంలో భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో లోని నేషనల్ సెఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, మరియు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అతారిటీ వారి మార్గదర్శకాల ప్రకారం జాతీయ విద్యుత్ భద్రత వారోత్స వాలను తేది బుధవారం డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ వర్కర్స్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాజు, ఎలక్ట్రికల్ ఏ జీ యం పస్య నర్సింహా రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ 2024 సంవత్సరపు విద్యుత్ భద్రతా నినాదం అయిన విద్యుత్ వినియోగం లో సురక్షతమైన భద్రతా విధానాలను అవలంభించడం ద్వారా జీవితాన్ని సురక్షితం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ యం. వేణు, సీనియర్ మేనేజర్ యల్ బాబురావు, ఎలక్ట్రీకల్ మేనేజర్ వి రమేష్, మరియు సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.



## పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలి

**తుంగతుర్తి, విశాలాభారతి:** అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వెంకటరమణ అన్నారు. బుధవారం అంగన్వాడి టీచర్లకు ఈసిసిఈ పై మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక పాఠశాల (ప్రీ స్కూల్స్)ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్లేస్కూల్ నిర్వహణపై దిశా నిర్దేశం చేశామని అన్నారు.గ్రామాల్లోని 36 సంవత్సరాలు వయస్సు గల పిల్లలకు నర్సరీ, ఎల్ కేజీ, యుకేజీ స్థాయిలో ప్రేరణాత్మక, కృత్యాధార బోధన ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు ఆట పాటలు, ప్రకృతి, సైన్స్, యోగ, గణితంతో పాటు రంగుల బొమ్మలతో ఇతర అంశాలపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించమని అన్నారు. ప్రతి రోజు ఉదయం 94 వరకు వివిధ కార్యక్రమాలు, కృత్యాలతో పిల్లలకు విద్యా బోధన చేయాలని వివరించారు. పిల్లల్లో వచ్చిన మార్పులు అభివృద్ధిని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు ప్రమీల, లక్ష్మి ,అనురాధ ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## ఏబీవీపి ఆధ్వర్యంలో పాఠశాలల బంద్

**తొర్రూరు, విశాలభారతి:** రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ఏబీవిపి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు ఇచ్చారు. దీనిలో భాగంగా ఈ రోజు తొర్రూరు పట్టణంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగధారి సిద్ధు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు విద్యారంగం పై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభం అయి పది నుంచి పదిహేను రోజులు పూర్తయిన ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించక పోవడం సిగ్గు చేటని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు. కార్యక్రమంలో మనోజ్, సాయి,రిత్విక్,రవి, సంతోష్,సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులను ఖాతాలలో జమ చేయాలి

■ పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి



**పాలకీడు విశాలభారతి:** వానాకాలం సీజన్ ప్రారంభం అయి రైతాంగం మొత్తం వ్యవసాయ పనులలో బిజీగా వున్నారని, రైతుల పెట్టుబడికి ప్రభుత్వం ఇస్తానన్న రైతు భరోసా నిధులను వెంటనే ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గరిడేపల్లి మండల కేంద్రం లో మాట్లాడుతూ, సీజన్ ప్రారంభం అయి వ్యవసాయ పనులు ముమ్మరంగా నడుస్తున్న తరుణం లో, రైతు భరోసా ఎవ్వరికి ఇవ్వాలి,ఏ విదంగా ఇవ్వాలి,అని అభిప్రాయ సేకరణ పేరుతో,సమయానికి రైతు భరోసా నిధులు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టటం సరికాదని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో రైతాంగానికి ఇచ్చిన హామీకీ అనుగుణంగా ఎకరాకు 7500 రూపాయల చొప్పున రైతుల ఖాతాలలో జమ చేసి ఆదుకోవాలని అయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## అక్రమ ఇసుక నిల్వలను అరికట్టాలి

■ తాసిల్దార్ కి మెమోరాండం ఇస్తున్న ఆదివాసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

**భద్రాచలం, విశాలభారతి:** మహాజన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి ఆధ్వర్యంలో భద్రాచలం తాసిల్దార్ కి అక్రమ ఇసుక నిల్వలను అరికట్టాలని మెమోరాండం అందజేశారు అనంతరం కంగాల రమణకుమారి మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ ఇసుక నిల్వలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు పట్టణంలో వివిధ కాలనీలో అర్ధరాత్రి ఇసుక ట్రాక్టర్లు అధిక స్పీడుతో కాలనీలలో శబ్దాలు చేస్తూ తమ ఇష్టానుసారంగా నడుపుతున్నారని డాక్టర్ల వల్ల అనేక యాక్సిడెంట్లు అవుతున్నాయని ఆమె తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో పిసా చట్టం ప్రకారం ఆదివాసులతో గ్రామసభ నిర్వహించి ఆ సభల ద్వారా ఇసుకరీచులను ఏర్పాటు చేయాల్సి ఉండగా అది జరగవు పోవటం వలన ఆదివాసులకు అన్యాయం జరుగుతుందని చట్టాలను తమ ఆధీనంలోకి తీసుకొని అగ్రవర్ణ బడా వ్యాపారస్తులు భద్రాచలంలో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారని ఆరోపించారు.



# డీఎంఈ ముట్టడికి తరలి రండి

■ పానుగంటి సురేష్

**వనపర్తి విశాల భారతి:** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య భద్రత పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు కనీస వేతనాల పెంపుకై, కాంట్రాక్టర్ల అవినీతి అక్రమాలపై జూలై మూడవ తేదీన చలో డీఎంఈ పేరుమీద వైద్య విద్య సంచాలకుల కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )రాష్ట్ర కార్యదర్శి సురేష్ తెలిపారు. బుధవారం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని ఎంసిఎచ్ విభాగంలో పారిశుధ్య పేషంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పారదర్శకంగా అందడం లేదని ఇందులో కాంట్రాక్టర్ల చేతివాటంతో కార్మికులు తీవ్రమైన ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతి కార్మికుని కి 15600 రూపాయల నుండి పిఎఫ్, ఈఎస్ఐ కటింగ్స్ పోను 13600 రూపాయలు నేరుగా కార్మికుని ఖాతాలో జమ కావలసి ఉందని.. ఇదే జీవో 60 కింద ప్రభుత్వ వైద్య రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి అమలవుతున్న థర్డ్ పార్టీ ఏజెన్సీ కింద పనిచేస్తున్న పారిశుధ్య పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు మాత్రం అమలు కాకపోవడం శోచనీయమన్నారు ఆసుపత్రి లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యా సంచాలకులు కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి ఆసుపత్రి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి జి. గోపాలకృష్ణ, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు

■ ప్రపంచ మాదకద్రవ్యాలు, అక్రమ రవాణా పై అవగాహన ర్యాలీ
■ అన్ని శాఖల సమన్వయంతో ప్రజల్లో చైతన్యం..

**వనపర్తి , విశాల భారతి :** మాదక ద్రవ్యాల బారిన పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జూన్ 26న ప్రపంచ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా దినోత్సవాన్ని పోలీస్, జిల్లా సంక్షేమ శాఖల సంయుక్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన భారీ ర్యాలీలో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్ లోక్ నాథ్ రెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాలను ఒక్కసారి వాడి చూద్దామని ఒక్కసారి వాడటం వల్ల బానిస అయిపోనని అనుకొని మొదటిసారి వాడతారన్నారు. ఆ ఒక్కసారి అని చేసిన మొదటి తప్పుకే యువత కాలక్రమేణా బానిసలై తన జీవితంతో పాటు తనపై ఆధార పడి ఉన్న కుటుంబ సభ్యుల జీవితాలు ఛిద్రం అయిపోతాయని పేర్కొన్నారు. అందుకే యువత ఆ ఒక్కసారి కూడా సిగరెట్, గుట్కా, పాన్ మసాలా, గంజాయి వంటి వాటి జోలికి పోవద్దని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల వాడకం నుండి దూరంగా ఉండాలని, విద్యార్థులు తమ తల్లిదండ్రులు తమ పై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా చెడు అలవాట్లకు గురి కావద్దన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగినది మన భారత దేశమని అందువల్ల యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు యువత చేతుల్లో ఉందన్నారు. అనంతరం బాలుర కళాశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల వరకు సాగిన విద్యార్థుల భారీ ర్యాలిని కలెక్టర్, ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అదనపు ఎస్పీ తేజావ రామదాసు, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి, ఇతర జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కార్మికులపై థర్డ్ పార్టీ కాంట్రాక్టుల పెత్తనం ఉపసంహరించుకోవాలి

■ కార్మికులకు రూ.26 వేల వేతనం ఇవ్వాల్సిందే
■ పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే పట్టణమంతా అపరిశుభ్రమే...

**వనపర్తి, విశాల భారతి:** మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులపై థర్డ్ పార్టీ కాంట్రాక్టర్లకు పెత్తనం అప్పజెప్పడం ఉపసంహరించాలని..జీవోనెంబర్ 1037ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు అనుబంధం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కనీస వేతనము, నూతన పిఆర్సిలో రూ.26000 ఇవ్వాలని, అంతలోపు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్టుగా శానిటేషన్ సిబ్బందికి రూ. 21000, ఇతరులకు రూ.23000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మర్రి కుంట నుండి ప్రదర్శనగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. స్థానిక సంస్థల జిల్లా కలెక్టర్ కి 14 డిమాండ్ తో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన జీవో ఆర్ టి నెంబర్ 1037 ను ఉపసంహరించాలి, నూతన పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000గా నిర్ణయించి ఇవ్వాలి అని అన్నారు. అంతలోపు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శానిటేషన్ కార్మికుల వలె కనీస వేతనం రూ.21000 ఇవ్వాలని, ఇతరులకు రూ. 23000 ఇవ్వాలని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గత 20, 25 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులను తొలగించి థర్డ్ పార్టీ కాంట్రాక్టు పద్ధతి ద్వారా నూతన కార్మికులను తీసుకునే ఆలోచన ఉపసంహరించాలని, అట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, నేడు అమలవుతున్న గ్రూపుల పద్ధతిలో నేరుగా మున్సిపల్ కమిషనర్ ద్వారా వేతనాలు ఇచ్చే పద్ధతిని కొనసాగించాలని, లేనిచో కాంట్రాక్టర్లకు కమిషన్ ల పేరుతో దోచిపెట్టడం ,కష్టపడి పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను దోపిడికి గురి చేయడం తప్ప వేరే కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నందిమల్ల రాములు, మద్దిలేటి వనపర్తి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నీట్ లీకేజీపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

■ నరేంద్ర మోడీ బాధ్యత వహించి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి
■ పివైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఇందూరు సాగర్

**సూర్యాపేట, విశాలభారతి:** మే 5 న ఎంబీబీఎస్, ఇతర వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్ ,యూజీ 2024 ఎంట్రన్స్ లో జరిగిన పేపర్ లీకేజీ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీ స్పందించకపోవడం సిగ్గుచేటని, దీనికి బాధ్యత వహించి నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని పిడి ఎస్ యూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట లోని 60 ఫీట్ రోడ్డులో రాస్తారోకో నిర్వహించి దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఇందూరు సాగర్, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రిలు పాల్గొని మాట్లాడుతూ బిహార్ లో రూ.34 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని, ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని, మోడీ ప్రభుత్వం పై వారు మండి పడ్డారు. నీట్ పరీక్ష ఫలితాలలో 67 మందికి మొదటి ర్యాంకు ఎలా వచ్చిందని, నీట్ పరీక్షలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాలకు తావిస్తుందని స్పష్టంగా అర్థం అవుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు నల్లగొండ నాగయ్య, దరావత్ రవి, పిడిఎస్ యూ డివిజన్ కార్యదర్శి పిడమర్తి భారత్, పిడిఎస్ యూ జిల్లా నాయకుడు వీరబోయిన లింగయ్య, సురేష్, రవి, మధు, కిరణ్, సుధాకర్ పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నివారణపై అవగాహణ కార్యక్రమం

**మరిపెడ, విశాలభారతి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం ద్వారా వచ్చే అనార్థాలను గురించి విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ కవిత అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వం పోటీలను నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, మరియు తృతీయ, బహుమతులను అందజేశారు మరియు అంతర్జాతీయ భారత ద్రవ్యాల నివారణ దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆంటీ డ్రగ్ కమిటీ మరియు అధ్యాపకులు ,ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.




# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

■ కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి
■ ఆర్డీవో సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

**కోదాడ, విశాలభారతి:** గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రజలందరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆర్డీవో సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ప్రజా, ప్రతినిధులతో కలిసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి వలన యువత పెడదారి పడుతుందని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అనంతరం కాశీనాథం ఫంక్షన్ హాల్ లో కళాశాల విద్యార్థులకు ఎల్ ఈడి స్క్రీన్ ద్వారా డ్రగ్స్ తీసుకుంటే కలిగే నష్టాలను వీడియోల రూపంలో చూపించారు. డిఎస్పి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువత మత్తులో చిత్తు కావద్దని ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల జీవితం అంధకారం అవుతుందని మొబైల్ ఫోన్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఎంపీపీ మల్లెల రాణి, జడ్పిటిసి కృష్ణకుమారి, కోదాడ పట్టణ సిఐ రామ, రూరల్ సీఐ రజిత రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, విద్యాధికారి సలీం షరీఫ్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ వేముల వెంకటేశ్వర్లు, డాక్టర్ దశరథ, ఎస్ఐలు రంజిత్ రెడ్డి, అనిల్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులను ఆదుకోవాలి

■ ధనుంజయనాయుడు



**పాలకీడు, విశాలభారతి:** రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయం చేసే వారిలో 70 శాతం మంది కౌలు రైతులే ఉన్నారని వారికి ప్రభుత్వ భరోసా కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలో ఉన్న పోడు భూముల దేవాలయ భూముల రైతులతో సహా కౌలుదారులందరికీ రక్షణ చట్టం కల్పించాలని, కేవలం నోటి మాటతో కౌలుకు తీసుకొని పొలం సాగు చేయడం. అనుకున్న విధంగా ముందుగానే యజమానికి కొంత ఏక మొత్తం గా చెల్లించడం రెండు ధపాలుగా సొమ్ము చెల్లించడం రివాజుగా మారినది అని పంటలు పండించేందుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందకపోవడం వల్ల ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల నుంచి పెట్టుబడి కొరకు కౌలు రైతులు చేయి చాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఈ స్థితి నుంచి గత ప్రభుత్వం రైతులకు ఎలాంటి భరోసా ఇవ్వకపోవడం వల్ల కౌలు రైతులు నానా అవస్థలు పడి ఆత్మహత్యల పాలయ్యారని ఎన్నికల సందర్భంగా కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఆ హామీ నిలబెట్టేందుకు తగు కార్యాచరణ రూపొందించాలని ఆయన కోరారు.

# గర్భిణీలకు స్కానింగ్ కష్టాలు

■ వేకువ జాము నుంచి గర్భిణీలు పడిగాపులు
■ స్కానింగ్ సెంటర్ ముందు గర్భిణీల సహాయకుల గందరగోళం



**వనపర్తి విశాల భారతి:** వైద్యో నారాయణ హరి.. అనే చందం గుర్తొచ్చే పరిస్థితి ఎంసీచ్ హాస్పత్రిలో చోటుచేసుకుంది. వనపర్తి జిల్లాతో పాటు నాగర్ కర్నూల్ జిల్లా వాసులు కూడా ఎంసిహెచ్ ఆస్పత్రి తాకిడి ఎక్కువ అవ్వడంతో గర్భిణీలు, బాలింతల పిల్లలకు ఇబ్బందులు తప్పడం లేదని చెప్పాలి. బుధవారం ఎంసిహెచ్ ఆస్పత్రిలో స్కానింగ్ కోసం వచ్చిన గర్భిణీలు 30 మంది కి టోకెన్లు ఇవ్వడంతో పరిమితిని పెంచాలని స్కానింగ్ సెంటర్ ముందు రగడకు దిగారు. అత్యవసరమైతే ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ కి వెళ్లే పరిస్థితి దాపరిచేది తప్ప, ప్రభుత్వాసుపత్రిలో స్కానింగ్ ఇక్కట్లు తప్పడం లేదని వాపోయారు. గర్భిణీలు వారి సహాయకులు స్కానింగ్ సెంటర్ వద్ద గంటకు పైగా ఆందోళనలు చేపట్టారు. ఆర్ఎంఓ బంగారయ్య ఆదేశాల మేరకు సెక్యూరిటీ సిబ్బంది బాధితులను నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. స్కానింగ్ సెంటర్ కి వచ్చే గర్భిణీలకు, బాలింతలకు పిల్లలకు వారం మొత్తం స్కానింగ్ సెంటర్ ను నిర్వహించాలని కోరారు. వారంలో సోమవారం, బుధవారం, శుక్రవారం వేళ్లలోనే స్కానింగ్ సెంటర్ ను నిర్వహించడం కాకుండా వారమంతా స్కానింగ్ సెంటర్ పనిచేసేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.




# డ్రగ్స్ రహిత సమాజమే పోలీసుల లక్ష్యం

■ సీఐ
■ చిట్యాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

**చిట్యాల,విశాలభారతి:** డ్రగ్స్ రహిత సమాజమే పోలీసుల లక్ష్యమని సిఐ కైగూరి నాగరాజు అన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి చిట్యాల సీఐ నాగరాజు, ఎస్సై సైదా బాబు లు మాట్లాడుతూ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలను వివరించారు . మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని,మాదకద్రవ్యాల దుర్వినియోగం తో జరిగే దుష్పరిమాణాల పట్ల ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని , అవి సమాజానికి ఎంత హాని చేస్తాయో ప్రతి ఒక్కరూ తెలుసుకొని వాటి నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల తహసిల్దార్ జి .కృష్ణ , ఎంపీడీవో ఎస్పీ.విజయలక్ష్మి , ఎంఈఓ కే నరసింహ, ఇంచార్జ్ హెచ్ఎం మాధవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలని ధర్నా

■ సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి పిలుపు

**సూర్యాపేట, విశాలభారతి:** రాష్ట్రంలో జరిగిన బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29వ తేదీన సీపీఎం అధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఎం వి ఎన్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొగ్గు వేలానికి వ్యతిరేకంగా కొట్లాడినట్టు చేస్తూనే బొగ్గువేలానికి బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు సహకరిస్తున్నాయని అన్నారు. తిలాపాపం తలా పిడికెడు అన్న విధంగా సింగరేణి కష్టాలకు కారణమవుతూ ప్రజల్ని మోసం చేస్తున్న పార్టీలు డ్రామాలకు స్వస్తి పలకాలని అన్నారు. నల్ల బంగారం చుట్టూ రాజకీయాలు చేస్తూ తప్పు మీదంటే మీదని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ అప్పనంగా నల్ల బంగారాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని అన్నారు. మైన్స్ అండ్ మినరల్ యాక్ట్ సవరణ బిల్లుపై మౌనం వహించిన గత ప్రభుత్వం కేంద్రంపై యుద్ధం చేసినట్టు ప్రకటించుకుని వేలం ముగిసేందుకు సహకరించిందని అన్నారు.



# గంజాయి మత్తులో భవిష్యత్తు కోల్పోకండి

**మహబూబాబాద్, విశాలభారతి:** అంతర్జాతీయ మాదకద్రవ్యల వ్యతిరేక దినం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ, మానవహారంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, ముఖ్యంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తుపదార్థాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్తు దందాపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు.డ్రగ్స్, గంజాయి విక్రేతలు, సరఫరాదారుల సమాచారం సేకరించి వారిపై నిఘా పెట్టాం అన్నారు. మాదక ద్రవ్యాల వాడకంపై మహబూబాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, వర్టికల్స్ డిఎస్పీ మోహన్, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, విజయ ప్రతాప్ గార్లు, సీఐలు, ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపా కేసును ఎత్తివేయాలి

**ప్రొఫెసర్ హరగోపాల్.**
**ఓయూలో రౌండ్ టేబుల్ సమావేశం**

**సికింద్రాబాద్ ,విశాలభారతి:** అరుంధతి రాయ్, కాశ్మీర్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ షేక్ షౌకత్ హుస్సేన్ లపై ఢిల్లీ పోలీసులు మోపిన ఉపా కేసుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి కే సక్సేనా అనుమతి మంజూరు చేయడానికి ఖండిస్తూ ఓయూ విద్యార్థు లు, రీసర్చ్ స్కాలర్స్ ఆధ్వర్యంలో అరుంధతి రాయి పై ఉపా కేసు వాస్తవాలు అనే అంశం పై బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్ లో సదస్సు నిర్వహించారు. ఈ సద స్సుకు విద్యార్థి నాయకుడు, రీసర్చ్ స్కాలర్ నెల్లి సత్య అధ్యక్షత వహించగా, ముఖ్య వక్తగా విచ్చేసిన ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ. అరుంధతిరై రచయిత్రిగా భారతదేశంలో ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతల పైన నిరంతరం తన కలం గళంతో దేశీయ అంతర్జాతీయ వేదికల పైన ప్రజల పక్షాన నిల బడిన అసాధారణమైన రచయిత్రి అని ఆమె రచించిన రచనలు ప్రపంచంలో 45 దేశాల భాషలకు అనువ దించారని ఆమె మన దేశంలో 'బుకర్ ప్రైజ్ ' పొందిన మొట్టమొదటి మహిళా రచయిత్రిగా చరిత్ర సృష్టించా రు అన్నారు. వాకింగ్ విత్ కామ్రేడ్స్, బ్రోకెన్ రిపబ్లిక్ లాంటి రచనలు చేసి బడా పెట్టుబడిదారుల దోపిడీని ప్ర శ్నించిందని అన్నారు. 'నర్మదా బచావో ' ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని భారతదేశంలో పెరిగి పోతున్న మతోన్మాదాన్ని తన రచనల ద్వారా తీవ్రంగా విమర్శించిందని తెలియజేశారు. ఈ క్రమంలోనే 2010 అక్టోబర్ 21వ తేదీన ఢిల్లీలో జరిగిన "ఆజాది ది ఓన్లీ వే" అనే సదస్సులో జమ్ము కాశ్మీర్ రాష్ట్రానికి ఉన్న స్వయం ప్రతిపత్తి అక్కడ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు విస్తృతంగా ఆమె ఆ సదస్సులో చర్చించిన కారణంగానే ఆమె పైన రూట్స్ ఇన్ కాశ్మీర్ సంస్థ సభ్యుడు సుశీల్ పండిట్ ఫిర్యాదుతో ఢిల్లీ పోలీసులు అరుంధతి రాయ్ ఆ సదస్సులో పాల్గొన్న ఇతరుల పైన ఉపా కేసు పెట్టిందని 14 సంవత్సరాల తర్వాత ఇప్పుడు దాన్ని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ విచా రణకు అనుమతి ఇవ్వడం ఏంటని విమర్శించారు. సాధారణ ఎన్నికల్లో బిజెపి నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పునిచ్చిన కానీ బిజెపి పార్టీ బుద్ధి మారలేదని దేశంలో గత పది సంవత్సరాలుగా అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని ధ్వజమెత్తారు. తక్షణమే అరుంధతి రాయ్ ఇతరుల పైన పెట్టిన కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ కొండ నాగేశ్వర్, విద్యార్థి నాయకుడు రీసర్చ్ స్కాలర్ కోటా శ్రీనివాస్ మాట్లాడుతూ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత అనేక ప్రజా ఉద్యమాలు సామాజిక, విద్యార్థి ఉద్యమంలో క్రియాశీలకంగా ఉంటూ బాసటగా నిలిచిన వారిపై ఉపా కేసులు మోపి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్య మాలను అనిచివేసి బావ ప్రకటన స్వేచ్ఛను హరించిం దని విమర్శించారు. అరుంధతి రాయ్ ఆదివాసులకు జరుగుతున్న అన్యాయం, మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుతుందనే ఆమెపై ఉపా కేసు కేంద్ర ప్రభుత్వం పెట్టిందని దానికి వ్యతిరే కంగా విద్యార్థులు ఆలోచించి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సదస్సులో అసిస్టెంట్ ప్రొ. డాక్టర్



వంశీధర్, విద్యార్థి నాయకులు ఎస్. నాగేశ్వరరావు, పెంచాల సతీష్, వలిగొండ నరసింహ, తాళ్ల అజయ్, రవి నాయక్, సుమంత్, శ్రీనివాస్, అజయ్, భగత్, పవన్, అశ్వన్, రమేష్, కోటి, రుక్మత్ పాషా, వికాస్ పాల్గొన్నారు.



# పేద కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి అపన్నహస్తం

- ప్రమాదంలో మృతి చెందిన షేక్ నజీర్
- కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థికసహాయం
- కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ద్వారా కుటుంబానికి అందజేత

**విశాలభారతి,హైదరాబాద్ :** రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారు. కనగల్ మండలం ఇస్లాం నగర్ గ్రామానికి చెందిన షేక్ నజీర్ రాయి పనికి వెళ్లి ప్రమాదవశాత్తు రాయి మీద పడి ఈ నెల 24న మృతి చెందాగా వారి కుటుంబానికి అండగా నిలిచి మంత్రి ఆర్థిక సహాయం అందించారు. మృతునికి మూగ భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఈ విషయం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంత్రి కోమటిరె డ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి మంత్రి లక్ష రూపాయలను ఆ కుటుంబానికి అందజే యాలని ఆదేశించారు. దీంతో కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్,మండల యూత్ అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి, చర్లగౌరారం మాజీ సర్పంచ్ వెంకన్న తదితరులు బుధవారం మృతుడు షేక్ నజీర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలక రాజు శ్రీను, శ్రీశైలం, దొడ్డి సైదులు, మురళి, ఇస్లాం నగర్ గ్రామ పెద్దలు, ఖాదర్, షబ్బీర్ కాంగ్రెస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన సామ లక్ష్మమ్మ (75) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఎస్ రెడ్డి ట్రస్ట్ ఛైర్మన్ బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కు టుంబానికి అండగా నిలిచి వారికి ఆర్థికంగా సహాయం అందజేశారు. గ్రామస్థులకు బీ ఎస్ రెడ్డి ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు.

# ఛలో రవీంద్ర భారతి విజయవంతం చేయండి

**బెల్లయ్య నాయక్ పోరాటాలు ఎనలేనివి**
**అశోక్ నాయక్**

**సికింద్రాబాద్, విశాలభారతి:** లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జూలై 1న రవీంద్ర భారతిలో నిర్వ హించే గోర్ బంజారా జాతీయ సమ్మేళనాన్ని విజయ వంతం చేయాలని లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ నాయక్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ... గిరిజన హక్కుల కోసం ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బెల్ల య్య నాయక్ ఆధ్వర్యంలో అనేక డిమాండ్లు సాధించాం రేపు జరగబోయే జాతీయ సమ్మేళ నంలో గోర్ బోలిని రాజ్యాంగంలోని 8 షెడ్యులో చేర్చాలనే డిమాండ్ తో బెల్ల య్య నాయక్ ఆధ్వరంలో మరో ఉద్యమానికి శ్రీకారం చు



ట్టబోతున్నట్లు చెప్పారు. ఈ గోర్ బంజారా సమ్మేళన్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క , రాష్ట్ర మంత్రులు, గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇన్ని సంవత్సరాలు బెల్లయ్య నాయక్ ఉద్యమ స్పూర్తి ని ప్ర శంసించారు. అయిన పోరాటం తోనే గిరిజనులు ఎన్నో హక్కులు సాధించారని అశోక్ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఎల్ ఎస్ ఓ ప్రధాన కార్యదర్శి విజేందర్ పవార్, కార్యదర్శి జగదీష్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ సంతోష్ నాయక్, గ్రేటర్ హైదరబాద్ అధ్యక్షులు వెంకటేష్ నాయక్, ఓయూ అధ్యక్ష కార్యదర్సులు చందర్ గణేష్, విద్యార్థి నాయకులు కిషన్,రాజు, జంపన్న, సురేందర్, రవీందర్ పాల్గొన్నారు.



# ఎంపీపీని సన్మానించిన సెక్రటరీలు

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మండల ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ తన ఎంపీపీ పదవి కాలం ఇంకేం ఉండడంతో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో చిట్యాల మండల పంచాయతీ సెక్రెటరీ పాల్గొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సెక్రటరీలు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం పరస్పరం అధికారులతో సమన్వయంతో నిస్వార్థంగా కృషి చేశారని కొనియాడారు. రాజకీయాల్లో పదవీ విరమణ అనేది సహజమేనని 5సం.లు మండలాన్ని అభివృద్ధి దిశలో పయనించేలా చేశారని అన్నారు. ఈ కార్యక్ర మంలో సెక్రటరీలు కృష్ణయ్య, సిద్దివీరయ్య, నరసింహ, లింగస్వామి, శారద, గౌతమ్, సుధాకర్,వైష్ణవి, ప్రస న్న, శ్రీధర్ రెడ్డి,హరికృష్ణ, మాధవరెడ్డి పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

- మున్సిపాలిటీలో "స్వచ్ఛ ఆదిభట్ల" కార్యక్రమం
- పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** ఆదిభట్ల మున్సిపా లిటీలో "స్వచ్ఛ ఆదిభట్ల" కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. పరిసరాల పరిశు భ్ర, అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా వార్డులలో వివిధ శాఖల అధికారులతో కలిసి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కావలసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వర్తింపజేస్తామని తెలిపారు . ఆదిభట్ల బస్ స్టాప్ పరిసర ప్రాంతాలలో కొన్ని సం వత్సరాల నుండి పేరుకుపోయిన చెత్తను శుభ్రపరిచి అనంతరం గ్రామంలోని ఆదిభట్ల స్మశాన వాటికకు నిధులు కేటాయించారు. ఎస్సీ స్మశాన వాటికకు మర మ్మత్తు పనుల కోసం రూ. 20 లక్షలు కేటాయించారు. ప్రజల సౌకర్యార్థం వీధి దీపాలు,త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థను కావలసిన చోట తక్షణమే ఏర్పాటు చేస్తా మని తెలిపారు. వర్షాకాలంలో డ్రైనేజీ చెత్తాచెదారం ఉన్నచోట వాటిని వెంటనే తొలగించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలకృష్ణ , కోఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్, , డి ఈ శిల్పా ,కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# అభివృద్ధిలో 18వ వార్డు ముందంజ

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ 18వ వార్డు అభివృ ద్ధిలో ముందంజలో ఉందని పీసీసీ సభ్యులు, స్థానిక కౌన్సిలర్ కాకుమాను సునీల్ అన్నారు. కమ్మగూడ 18వ వార్డులో రూ.13.50లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనుల సునీల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మా ణంతో కమ్మగూడ నుంచి వశిష్ట కాలనీకి వెళ్లే వారికి ప్రయాణం సులువు అవుతుందన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి సహకారంతో తమ వార్డులో దశలా వారీగా అభి వృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. తెలిపారు. సీసీ రోడ్లు, యూజీడీ, మంచినీళ్లు తదితర సౌకర్యాలను ప్రతి కాలనీకి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం, మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, ప్ర భాకర్ రెడ్డి, రాములు, దామోదర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కేసీఆర్ వెంటనే ఉంటాం

**బీఆర్ఎస్ పార్టీ**
**విద్యార్థి నాయకులు యశ్వంత్**

**కూకట్ పల్లి, విశాలభారతి:** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వెంటే ఉంటామని రాష్ట్ర బీఆర్ఎ స్ పార్టీ విద్యార్థి నాయకులు యశ్వంత్ తెలిపారు. యశ్వంత్ ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీ ఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల యోగక్షేమాలే బీఆర్ఎస్ ఎజెండా అని, ఇలాంటి సమయంలో ఓపిక పట్టాలన్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లేకపోవడం వల్ల వి ద్యుత్తు, తాగు నీటి సరఫరా వంటి అనేక అంశాల్లో నష్టం జరుగుతున్నదనే అంశాన్ని ప్రజలు గుర్తిస్తున్నా రని, పార్టీలోని అన్ని స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకు



రావాలని,ఈ సందర్భంగా నేతలకు కేసీఆర్ సూచిం చారని అన్నారు. తాము ఎట్టి పరిస్థితుల్లో పార్టీ మారే సమస్యేలేదని,పార్టీ మారే అలోచనలేదని,కేసీఆర్ వెంటనే ఉంటానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బలో పేతానికి కృషి చేస్తానని అన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ లు పట్టివేత

- రాత్రిళ్ళు జోరుగా సాగుతున్న మట్టి దందా
- పర్మిషన్ లేకుండా మట్టి తరలిస్తే చర్యలు
- సీఐ సత్యనారాయణ

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** పార్మిషన్లు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న నాలుగు టిప్పర్ లను పోలీసులు సీజ్ చేసిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం కొం డమల్లేపల్లి నుంచి కొందరు ఎలాంటి పరిమితులు లేకుండా రాత్రి సమయంలో మంగళ్ పల్లి , కొంగర ఇటుక బట్టీలకు అక్రమంగా మట్టి తరలిస్తున్నట్లు సమాచారం అందిందని , పోలీసులు వాహనాలను ఆపి తనిఖీలు చేయగా ఎలాంటి పర్మిషన్ లు లేక పోవడంతో నాలుగు మట్టి టిప్పర్ లను సీజ్ చేసి మండల తహసీల్దార్ ముందు హాజరుపరిచామని సీఐ



తెలిపారు. పర్మిషన్ లేకుండా మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.




# రైతు సంక్షేమమే ధ్యేయం

**తుర్కయంజాల్, విశాలభారతి:** రైతు సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘాలు పనిచేస్తున్నాయని టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తుర్కయంజాల్ లోని తులిప్ గ్రాండ్ హోటల్ లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ మహజన సభ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ తనకు పదవి రావడానికి సహకరించిన అందరికి కృతజ్ఞ తలు తెలియజేశారు. రాష్ట్రంలో రైతుల అభ్యున్నతికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కా ర్యక్రమం లో బ్యాంక్ సీఈవో భాస్కర సుబ్రహ్మణ్యం, డైరెక్టర్లు ఎస్.రవీందర్ గౌడ్, అంజిరెడ్డి, చంద్రశేఖర్, సతీష్, ప్రవీణ్ రెడ్డి, బాల్ రెడ్డి, పి. రాంరెడ్డి, పి. లక్ష్మా రెడ్డి, కె. శ్యాంసుందర్ రెడ్డి, జి.సైదా, పీజీవీ రాణి, గిరిధర్, వివిధ మండలాల సొసైటీ చైర్మన్లు, సెక్రటరీ లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలిదం....

**విశాలభారతి, రాజన్న సిరిసిల్ల.**
జిల్లా కేంద్రంలోమాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జా తీయ దినోత్సవం పురస్కారించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో డ్రగ్‌రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు, యువత/విద్యార్థులతో కలసి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల మైదానం నుండి అంబేద్కర్ చౌరస్తా, నేతన్న చౌరస్తా గాంధీ మీదుగా మరక కళాశాల గ్రౌండ్ వరకు కొనసాగిన ర్యాలీ. ప్రత్యేక ఆకర్షణగా మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను తెలియజేస్తూ రూ పొందించిన ప్లకార్డులు ,కళాశాల మైదానంలో I'M ANTI డ్రగ్ SOLDIER పేరుతో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరిని



ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలిం చి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దాం అని ఎస్పీ.పిలుపునిచ్చారు.యువత గంజాయి లాంటి మత్తుపదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని తెలిపారు.సమాజంలో ప్రభుత్వం నిషేధించిన మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత,ప్ర జలు పోలీసువారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు.యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి జీవితంలో ఉన్నత విజయాలను చేరుకొని తల్లిదండ్రులకు మంచి పెరు తీసుకరవాలని అన్నారు.జిలాల్లో గంజాయి, డ్రగ్స్ నిర్ములనకు జిల్లాలోని కళాశాలలో, పాఠశాలలో వి ద్యార్థినీ, విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ క్లబ్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన ర్యాలీలు చేపట్టి పెద్దఎత్తున విద్యార్థులకు,యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

# వైభవంగా బోనాల వేడుకలు

**- ప్రభుత్వం 30శాతం నిధులు పెంచింది**
**- ఎంఎల్ఏ శ్రీగణేష్**

**విశాలభారతి,కంటోన్మెంట్ :** నియోజకవర్గంలో నిర్వ హించే బోనాల పండగ ఉత్సవాల కోసం రాష్ట్ర ప్రభు త్వం అధిక మొత్తంలో నిధులు కేటాయించినట్లు ఎమ్మె ల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు.గత ప్రభుత్వం బోనాల ఉత్సవాలకు కేవలం 15 కోట్ల రూపాయలు మాత్రమే మంజూరు చేయగా,ప్రజా పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను 34% పెంచి మొత్తం 20 కోట్ల రూపాయల నిధులు బోనాల పండుగ ఉత్సవాలకు మంజూరు చేసిందని స్పష్టం చేశారు.కంటోన్మెంట్




పరిధిలో ఉన్న అన్ని ఆలయాల కమిటీ వారు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద దరఖాస్తు చేసుకుని బోనాల వేడుకలకు కావాల్సిన నిధులు పొందాలని ఎమ్మెల్యే సందర్భంగా ఈ సందర్భంగా సూచించారు. ఆలయాలన్నింటికీ నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని ఆయన వివరించారు.



# ఇద్దరు లెజెండ్స్ ను 39 సంవత్సరాల తర్వాత ఒకచోట చేర్చిన 'కల్కి 2898 AD'

హైలీ యాంటిసిపేటెడ్ మాగ్నమ్ ఓపస్ కల్కి 2898 AD యూనిక్ స్టోరీ లైన్, థీమ్, బిగ్గెస్ట్ స్టార్ కాస్ట్ తో ఇండియన్ సినిమాలో చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉంది. విడుదలకు ఒక్క రోజు మిగిలి ఉన్న నేపథ్యంలో ఈ సినిమా అన్ని రైట్ రీజన్స్ తో సంచలనం సృష్టిస్తోంది. కల్కి 2898 AD మోస్ట్ ఎక్సయిటింగ్ అంశాలలో ఒకటి ఇండియన్ సినిమాకు చెందిన ఇద్దరు లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ 39 సంవత్సరాల తర్వాత రీయూనియన్ కావడం. వీరిద్దరూ 1985 కల్ట్ క్లాసిక్ గెరాఫ్తార్‌లో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. బ్రదర్స్ కరణ్, కిషన్ పాత్రలను పోషించారు. సెప్టెంబరు 13, 1985న విడుదలైన ఈ చిత్రం నేటికీ అందరికీ ఇష్టమైన క్లాసిక్‌గా నిలిచింది. కల్కి 2898 ADలో కమల్ హాసన్ సుప్రీం యాస్కిన్ పాత్రను పోషించారు. ఈ క్యారెక్టర్ లో కమల్ హాసన్ లుక్, గెటప్ అందరినీ చాలా సర్ప్రైజ్ చేసింది. సుప్రీం యాస్కిన్ క్యారెక్టర్ లో కమల్ హాసన్ మేకోవర్ అన్ బిలివబుల్ అండ్ స్టన్నింగ్ గా వుంది. మునుపెన్నడూ చూడని మైండ్ బ్లోయింగ్ అవతార్ లో అద్భుతంగా అలరించబోతున్నారు కమల్ హాసన్. ఇందులో అమితాబ్ బచ్చన్ అశ్వత్థామ గా కనిపించనున్నారు. ఈ లెజెండరీ స్టార్స్‌ని ఒకే ఫ్రేమ్‌లో కలిపి ఈ చిత్రం అద్భుతమైన అనుభూతిని కలిగిస్తుంది. రెండు పాత్రల గ్లింప్స్ ప్రేక్షకులను కట్టిపడేశాయి, చాలా ఆసక్తిని రేకెత్తించాయి, సినిమా కోసం అంచనాలను పెంచాయి. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న కొద్దీ ఎక్సయిట్మెంట్ పెరుగుతూనే ఉంది. కల్కి వినూత్న కథాంశం, స్టార్‌స్టడెడ్ లైనప్‌తో పాటు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ ఆన్‌స్క్రీన్ రీయునియన్ చూసే అవకాశం కోసం అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కల్కి 2898 AD ఇండియన్ సినిమాపై గొప్ప ప్రభావాన్ని చూపడానికి సిద్ధంగా ఉంది. ఇది లెజెండరీ ట్యాలెంట్, భారతీయ పురాణాలను డిస్టోపియన్ ఫ్యూచర్‌తో బ్లెండ్ చేసిన గ్రౌండ్ బ్రేకింగ్ స్టోరీ టెల్లింగ్ ని అందిస్తోంది.

# RFCలో 'మట్కా' 15 కోట్లతో వింటేజ్ వైజాగ్ సెట్‌లు



వరుణ్ తేజ్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'మట్కా' ప్రస్తుతం మూడో షెడ్యూల్ జరుపుకుంటోంది. ఇది 35 రోజుల లాంగ్ షూటింగ్ షెడ్యూల్, ఈ ఒక్క ఫేజ్ కే 15 కోట్ల మ్యాసీవ్ బడ్జెట్‌ను కేటాయించారు. ప్రొడక్షన్ టీం వింటేజ్ వైజాగ్ లోకేషన్స్ ని రామోజీ ఫిల్మ్ సిటీ (RFC)లో మ్యాసీవ్ సెట్ లలో రిక్రియేట్ చేస్తోంది. ప్రేక్షకులకు అథెంటిసిటీ, గ్రాండియర్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించే లక్ష్యంతో టీం వర్క్ చేస్తోంది. 'మట్కా' హై బడ్జెట్ పాన్‌ఇండియా చిత్రంగా రూపొందుతోంది. వింటేజ్ సెట్లలో ఇన్వెస్ట్మెంట్ విజువల్ వండర్ ని అందిస్తోంది. వైజాగ్‌లోని ఎసెన్స్ ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ సెట్ లు సినిమా హైలైట్ లలో ఒకటిగా నిలుస్తాయి. మేకింగ్ వీడియో ఇంటెన్సీవ్ ప్రీప్రొడక్షన్, గ్రాండ్‌స్కేల్ మేకింగ్‌ను ప్రజెంట్ చేసింది. ఇందులో వరుణ్ తేజ్ గ్లింప్స్ కూడా చూపించారు. వెర్సటైల్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకునే వరుణ్ తేజ్ 'మట్కా'లో మరో మరపురాని పాత్రకు జీవం పోయనున్నారు. ఈ చిత్రంలో అతని పాత్ర దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించబోతోంది. దేశాన్ని కదిలించిన యదార్థ సంఘటనల ఆధారంగా దర్శకుడు కరుణ కుమార్ మ్యాసీవ్ స్క్రిప్ట్‌ను రూపొందించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటి నోరా ఫతేహి కీలక పాత్రలో కనిపించనుంది. హ్యూజ్ బడ్జెట్ తో నిర్మించిన సెట్స్‌తో పాటు యూనిక్ కాన్సెప్ట్‌తో కూడిన ఈ చిత్రం ప్రేక్షకులను అద్భుతంగా అలరిస్తుందని 'మట్కా' మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. వారి లక్ష్యం కేవలం ఎంటర్ టైన్మెంట్ మాత్రమే కాదు, ఇండియన్ సినిమా చరిత్రలో నిలిచిపోయే సినిమాటిక్ అనుభూతిని క్రియేట్ చేయడం.

# రెండేళ్లు ఆగాల్సిందే..!

అగ్ర కథానాయిక రష్మిక మందన్న తారాపథంలో దూసుకుపోతున్నది. ప్రస్తుతం ఈ భామ అరడజనుకుపైగా సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. మరోవైపు పలువురు అగ్ర దర్శకనిర్మాతలు తమ సినిమాల్లో రష్మికనే కథానాయికగా తీసుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్మిక మందన్న డేట్స్ కావాలంటే మరో రెండేళ్లు వేచి చూడాల్సిందేనని తెలుగు సినీ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో పలు ప్రతిష్టాత్మక చిత్రాలు రష్మిక చేతిలో ఉన్నాయి. ఇవన్నీ పూర్తి కావడానికి రెండేళ్లు పడుతుందని, ఆ తర్వాతే కొత్త సినిమాలు అంగీకరించే పరిస్థితి ఉందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో పుష్ప-2, కుబేర, గాళ్‌ఫ్రెండ్, రెయిన్‌బో చిత్రాల్లో నటిస్తున్నది. మరోవైపు హిందీలో సల్మాన్‌ఖాన్-మురుగదాస్ కాంబోలో తెరకెక్కుతున్న చిత్రంలో ఆమెనే కథానాయికగా ఎంచుకున్నారు. మరోవైపు ఎన్టీఆర్-ప్రశాంత్‌నీల్ చిత్రంలో రష్మికనే నాయికగా తీసుకున్నారని ప్రచారం జరుగుతున్నది. ఒకవేళ 'పుష్ప-3' వెంటనే పట్టాలెక్కితే ఆ సినిమా కోసం కూడా కాల్షీట్స్ కేటాయించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో మరో రెండేళ్ల వరకు రష్మిక డేట్స్ కష్టమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



# మారేడుమిల్లిలో స్వయంభూ కొత్త షెడ్యూల్



నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'స్వయంభూ' మారేడుమిల్లిలోని బ్యూటీఫుల్ లోకేషన్స్ లో కొత్త షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైయింది. మారేడుమిల్లిలోని దట్టమైన అడవులలో నిఖిల్ పై కొన్ని కీలక సన్నివేశాలను ఈ షెడ్యూల్ లో చిత్రీకరిస్తున్నారు. ఈ సన్నివేశాలు నెరేటివ్ కి కీలకం, ఛాలెంజ్ తో కూడిన లాండ్ స్కేప్ మూవీ అథెంటిసిటీ, ఇంటన్సిటీని పెంచుతుంది. ట్యాలెంటెడ్ భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న 'స్వయంభూ' నిఖిల్ 20వ మైల్ స్టోన్ మూవీగా గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ని ప్రామిస్ చేస్తూ గ్రాండ్ స్కేల్ లో తెరకెక్కుతున్న పీరియాడికల్ ఫిల్మ్. నిఖిల్ లెజెండరీ వారియర్ పాత్రను పోషిస్తున్నారు, ఈ పాత్ర కోసం నిఖిల్ ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. పాత్ర పట్ల అతని అంకితభావం, డైనమిక్ పెర్ఫార్మెన్స్ ని తెరపైకి తీసుకొస్తోంది.

# నాగబాబును కలిసిన KSR



జనసేన ఉపాధ్యక్షుడు నాగబాబును మర్యాదపూర్వకంగా KS రామారావు గారు కలవటం జరిగింది. NDA కూటమి ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలియచేసారు. నాగబాబును సినిమా పరిశ్రమకు రాక్షసుడు సినిమా ద్వారా KS రామారావు గారు పరిచయం చేసారు. తాజాగా నాగబాబును కలిసిన KS రామారావు సినిమా పరిశ్రమకు సంబంధించిన పలు విషయాలతో పాటు పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.



# కమిటీ కుర్రోళ్ళు' నుంచి లిరికల్ సాంగ్

' అమ్మాయికి మనసులోని ప్రేమను చెప్పాలంటే, ఆమె ఆ ప్రేమకు వెంటనే ఎస్ చెప్పాలంటే సాధారణ విషయం కాదు.. మరీ పుట్టిన పెరిగిన పల్లెటూర్లో అయితే ఎవరెక్కడ చూస్తారోనని అమ్మాయి, అబ్బాయి ప్రేమ ఊసులు చెప్పకోవటం మరీ కష్టం. అలాంటి కష్టాన్ని హాయిగా అనుభవిస్తోన్న కుర్రాడు మనసులోని 'ప్రేమ గారడీ..'ని నచ్చిన అమ్మాయికి ఎలా చెప్పాడనేది తెలుసుకోవాలంటే విడుదలకు సిద్ధమవుతోన్న 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందుతోన్నఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. పక్కా ప్లానింగ్‌తో మేకర్స్ అనుకున్న సమయానికి కన్నా ముందే సినిమా షూటింగ్‌ను పూర్తి చేయటం విశేషం. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ బుధవారం ఈ సినిమా నుంచి 'ప్రేమ గారడీ..' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తోన్న 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రంలోని 'ప్రేమ గారడీ..' పాటను కిట్టు విస్సాప్రగడ రాయగా అర్మాన్ మాలిక్ పాడారు. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. త్వరలోనే విడుదలకు సిద్ధమవుతుంది. రీసెంట్‌గా రిలీజైన 'గొర్రెలా..' అంటూ పాటకు, టీజర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. రాజు ఎదురోలు ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.